01 page 2_01 page 2.qxd 01-04-2026 PM 10:39 Page 1

కర్నూలు | నంద్యాల వార్త
2 ఏప్రిల్ 2026 గురువారం పేజీలు 4

శ్రీశైలం డ్యామ్ ను సందర్శించిన సేఫ్టీ అథారిటీ బృందం.

శ్రీశైలం ప్రాజెక్టు ఏప్రిల్ 1, ప్రభాతవార్త :
శ్రీశైలం జలాశయాన్ని బుధవారం నాడు కేంద్ర డ్యాం సేఫ్టీ అథారిటీ బృందం సభ్యులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వీరి పరిశీలన రెండు రోజులపాటు కొనసాగనున్నది. వీరికి జలాశయం సి. ఈ. కబీర్ భాష సాదర స్వాగతం పలికారు.జలాశయం వ్యు పాయింట్ వద్ద ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. డ్యాం స్థితిగతులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బృందం కు అధికారులు వివరించారు. పరిశీలనలో చైర్ పర్సన్ డ్యామ్ ఎక్స్పర్ట్ డీ.కే. శర్మ ఆధ్వర్యంలో కుల్చాన్ రాజ్ ఆగ్రో మెకానికల్ ఎక్స్పర్ట్ ,పీ.కే.శివరాజన్ డ్యామ్ ఎక్స్పర్ట్

మెంబర్, జే .ఎం.గౌతం జియాలజీ ఎక్స్పర్ట్ సభ్యులు ఉన్నారు. తదుపరి జలాశయం వద్దకు చేరుకొని గ్యాలరీ, క్రస్ట్ గేట్లు, అప్రోచ్ రోడ్,సిలిండర్లు, తదితర వాటి గురించి అధికారులు పూర్తిగా వివరించారు. ఈ బృందం పరిశీలన నేడు కూడా జరగనున్నది. పరిశీలన నివేదిక బృందం ప్రభుత్వంకు నివేదిక అందజేయనున్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో..
ఆకస్మిక తనిఖీ

- సేవల మెరుగుదలకు జిల్లా కలెక్టర్ అదేశాలు

నంద్యాల, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధిః
జిల్లాలో ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని జిల్లా కలెక్టరు జి రాజకుమారి అధికారులను అదేశించారు. బుధవారం పాణ్యం మండల కేంద్రంలోని సబ్ రిజిష్టర్ కార్యాలయాన్ని కలెక్టర్ అకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా కార్యాలయంలో అందిస్తున్న సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు సేవల అందించే సమయం, ప్రజల సంతృప్తి స్థాయి వంటి అంశాలపై కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. సేవల్లో పారదర్శకత, వేగం, ప్రజలకు సులభతరం కావడం వంటి అంశాలపై అధికారులను ప్రశ్ నించి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టమై అదేశాలు జారీచేశారు. తనిఖీ సమయంలో సబ్‌రిజిష్టర్ కార్యాలయ సమీపంలో ఉన డాకు య్మెంట్ రైటర్‌లు జిల్లా కలెక్టర్‌ను గమనించగానే తమ దుకాణాలను వదలి వెళ్లిపోవడం గమనించిన ఆమె దీన్ని తీవ్రంగా పరిగణించారు. ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో నిబంధన లకు విరుద్దంగా ఎటువంటి కార్యకలాపాలు జరగరాదని ప్రజలను తప్పుదారి పట్టించే చర్యలకు ఎట్టిపరిస్థితుల్లో తావు ఉండదని స్పష్టం చేశారు. ప్రతిశాఖలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం తప్పనిసరిగా ఉండాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టె విధంగా అధికారులు పనిచేయాలని ఆమె సూచించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు వేగంగా, నిష్పక్షపాతంగా అందేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

ఐపీఎల్ బెట్టింగ్‌కు.. ప్రజాప్రతినిధి..

- ఓ ప్రజా ప్రతినిధికి 30 లక్షలు డీల్ , 10 లక్షలు అడ్వాన్స్.
- ఐపీఎల్ బెట్టింగ్ నిర్వాహకులు సిండికేట్ గా మారిన వైనం
- సిండికేట్ గా మార్చుకున్న ఓ బెట్టింగ్ డాన్
- బెట్టింగ్ డాన్ కు ఎక్కడ బెట్టింగ్ నిర్వహించినా.. అతనికి చేరాలి

క్రికెట్ ప్రజాదరణ పొందిన క్రీడ.భారతదేశం లో క్రికెట్ ఆటకు ఉన్న ఫాలోయింగ్ ఏ క్రీడకు లేదనడంలో అతిశయోక్తి లేదు.క్రీడలు అనేది మానసిక ఉల్లాసానికి,ఉత్తేజం కలిగించేవి.. అలాంటివి ఆదోని లో నేడు ఐపీఎల్ క్రికెట్ ను కొందరు అడ్డదారిలో ఆదాయ వనరుల కోసం మార్చుకొని ఇతరుల జీవితాలను నాశనంచేస్తు న్నారు. పోలీస్ యంత్రాంగం ఎన్నో రకాలుగా బెట్టింగ్ దారులకు హెచ్చరికలు చేసిన వారి తీరు మారడం లేదు, అందులకు ప్రధాన కారణం రాజకీయ నాయకుల అండదండలు. పోలీస్ లకు పట్టుబడిన కేసు నమోదు ఆపై 14 రోజులు రిమాండ్ అనేది బెట్టింగ్ నిర్వాహకులకు సర్వసాధారణమైంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రతి ఏటా మ్యాచ్ లు జరగనుండడంతో బెట్టింగ్ నిర్వాహకులకు కాసుల పంట అని చెప్పవచ్చు.

ఆదోని క్రైమ్ ఏప్రిల్ 1, ప్రభాతవార్త:
రెండు రోజుల క్రితం ఆదోని పట్టణం రెండవ పోలీసు స్టేషన్ లో విచిత్ర సంఘటన చోటుచేసుకుంది. ఇంటర్ పరీక్షలు రాసిన ఇద్దరు స్నేహితులు ఇంటిలో దాచుకున్న బంగారం ను ఎత్తుకెళ్లి పట్టణంలోనే అమ్ముగా,వచ్చిన రూ 2 లక్షల 30 వేలును ఇటీవల ప్రారంభమైన ఐపీఎల్ మొదటి రెండు మ్యాచులకు బెట్టింగ్ ఆడి నష్టబోయారు. బంధువుల పెళ్లి కి పోవాలని తల్లి బంగారు నగలను తీసుకెళ్లడానికి వెళితే ఈ విషయం బయటికి తెలిసింది.ఇలా ఎందరో జీవితాలను నాశనం చేస్తున్న బెట్టింగ్ నిర్వాహకులకు పోలీస్ యంత్రాంగం శాశ్వత చెక్ పెట్టేందుకు ఇటీవల ఇంచార్జి డీఎస్పీ భార్గవి బెట్టింగ్ నిర్వాహకులకు కౌన్సిలింగ్ కూడా ఇచ్చింది.అయితే వీరికి ప్రజాప్రతినిధి అండదండలు ఉండడంతో ఆదోని లోని బెట్టింగ్ మూలా ముడుపువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది అనడంలో సందేహం లేదు.బెట్టింగ్ డాన్ గా పిలవబడే ఓ వ్యక్తి ఆదోని చుట్టూ ప్రక్కల బెట్టింగ్ నిర్వాహకులందరికీ భాస్కర్ గా ఉన్నట్లు సమాచారం బెట్టింగ్ నిర్వహణ సమయంలో వాట్సాప్ కాలింగ్ ద్వారా ఫేస్బుక్ మెసెంజర్ ద్వారా...

• వివరాలు 2లో

గ్రీన్ సిగ్నల్..?

క్రమశిక్షణా పట్టుదలతో..
ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- జిల్లా కలెక్టర్ ఏ.సిరి

గోనెగండ్ల,ఏప్రిల్, 1ప్రభాతవార్త :
ప్రతి విద్యార్థి క్రమశిక్షణా,పట్టుదల,కష్టపడి చదవడంతోనే ఉన్న శిఖరాలను అధిరోహించడం సాధ్యం అవుతుందని దీన్ని పాటించాలని కలెక్టర్ ఏ.సిరి అన్నారు. బుధవారం గోనెగండ్లలోని బీసీ బాలికల హస్టల్‌ను తనిఖీ చేశారు.హస్టల్‌లోని స్టోర్‌రూమ్‌లోని కూరగాయలను,ఆహార పదార్థాలను తనిఖీ చేశారు.కూరగాయల నాణ్యతను పరిశీలించారు.ఎండిపోయిన పచ్చి మిర్చి కనింపిం చడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు.ఆహార పదార్థాల నాణ్యతలో నిర్లలక్ష్యం వహించరాదని సంబంధింత అధికారులను ఆదేశించారు. వసతి గృహంను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ప్రభుత్వం భోజనం,విద్య వసతులు తదితర అంశాలపై నిరంతర ం పర్యవేక్షణ చేస్తుందన్నారు.జిల్లాలో కొత్తగా 12 కేజీబీవీ పాఠశాలలు,4 బీసీ బాలికల హస్టల్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వంకు ప్రతిపాధనలు ప ంపినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థి దశ అనేది జీవితానికి పునాది వంటిదని అన్నారు.మెను ప్రకారం భోజనం అందు తుందా ఆహారం నాణ్యత ఎలా ఉందని సరిపడ భోజనం ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.వారంలో ఎన్నిరోజులు గుడ్డు,చిక్కి ఇస్తున్నారు అని అడిగారు.తాగునీటి వసతి,టాయిలెట్లు పరిశుభ్రతను అడిగారు.అలాగే విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు.జీవితంలో స్థిరపడిన తరువాతే వివాహం చేసుకోవాలని సూచించారు. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి చదువుపై మనసు పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక,బీసీ వెల్ఫేర్ అదికారి ప్రసన్న ,ఎంపీడీవో మణిమంజరి, హైమావతి,పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఆసరాగా నిలుస్తున్నాయి

ప్యాపిలి ఏప్రిల్ 1ప్రభాతవార్త:

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఆసరగా నిలు స్తున్నాయని డోన్ ఎమ్మెల్యే సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు. మండలంలోని ఊట కొండ గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం వల్ల వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలు ఆర్థికంగా కొంత ఊరట పొందుతు న్నారని తెలిపారు. ప్రతి పింఛన్ మీ భరోసా,ప్రతి రూపాయి మీ అండని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరవేయడం బాధ్యతగా భావిస్తున్నామని, ప్రజల సమస్యలు తీర్చడంలో ముందుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా హుసేనాపురం గ్రామంలో జడ్పి ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అదేవిధంగా చేనేత కార్మికుల మగ్గాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత విద్యుత్ పథకం పై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత విద్యుత్తు పథకం ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

ఆయన పేరు వింటే..
అధికారులు హాడల్..!

- అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత
- రిజిస్టర్ లేని ట్రాక్టర్ రోడ్డు రయ్యి రయ్యిమని ఇసుక తరలింపు
- నిర్లక్ష్యపు నీడలో మైనింగ్ అధికారులు
- నందవరం వైపు కన్నెత్తిచూడని రోడ్డు రవాణాశాఖ

నందవరం, ఏప్రిల్ 1, ప్రభాతవార్తః
ఆయన పేరు చెబితే రెవిన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులకు హాడల్ అని చెప్పవచ్చు. గతంలో ఆయన ట్రాక్టర్ పట్టుకున్నందుకు ఒక ఎస్ఐపై సవాల్ విసురుతూ నేను ఒక గంటలో నిన్ను ట్రాన్స్ఫర్ చేయిస్తానని శపధం చేసిన నాయకుడు ఆయన. తెలంగాణ, ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో తనిఖీల చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులపై తెలుగుదేశం నాయకుడు మద్యం తప్పతాగి తనకు ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడడం, బూతులు తిట్టడం ఆ మధ్య కాలంలో సోషల్ మీడియాలో వీడియో వైరల్ అయినా పోలీసు అధి కారులు మాత్రం తనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని కూడ చెప్పవచ్చు. ఆయన స్వగ్రామంలో వున్నటువంటి స్థానిక రెవిన్యూ తలారి విధుల్లో ఉన్నటువంటి ఒక వ్యక్తిని అడ్డుపెట్టుకొని రాత్రి వగలు సుమారు 5 ట్రాక్టర్‌లతో ఇసుక దందా నడుపుతున్నట్లు మరింత సమాచారం. ఆ ఇసుక డాన్ మరి ఏవరో కాదు నందవరం మండలం నదికైరవడి గ్రామానికి చెందిన తెలుగుదేశం యువ నాయకుడు. ఆ నాయకుడు పలు శాఖల అధికారులకు సవాల్ విసురుతున్నది మండలంలో నియోజకవర్గం అందరికి తెలిసిన సత్యమే. మండలంలో ఇసుక అక్రమ రవాణా కొనసాగుతూనే ఉంది. పోలీస్‌లు నిరంత రంగా చర్యలు తీసుకుంటున్నా అక్రమ రవాణా ఆగడం లేదు. ఎటువంటి అనుల ములు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను నందవరం పోలీసులు బుధవారం 11 గంటల సమయంలో స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించారు. అక్రమ ఇసుక రవాణాపై పలుమార్లు హెచ్చరించినా వారు మారడం లేదని ఆ నాయకుడికి పోలీస్‌స్టేషన్ బంధువుల గృహాల మాదిరేనని పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారు. సామాన్యుల ప్రజల వాహనాలు రోడ్లపై రావాలంటే పోలీసులు పట్టుకుంటారేమోనని భయం కానీ ఈయన ఏకంగా మూడు ఇసుక ట్రాక్టర్‌లకు రిజిస్టర్ నంబర్ లేకుండా రోడ్లపై పగలు, రాత్రి తేడా లేకుండా రయ్యి రయ్యి మంటూ ప్రభుత్వ కార్యాలయాల ముందే ఇసుక రవాణా చేస్తున్నాయి. గతంలో చాలసార్లు ఆ ట్రాక్టర్‌లు అక్రమ ఇసుక రవాణాపై పోలీసులకు పట్టుపడితే ఆట్రాక్టర్‌ను ఏ నంబర్‌పై చలానాలు విధిం చారో, ఆ ట్రాక్టర్‌పై ఏవరిపేరుపై ఉందో ఏవరికి తెలియని పరిస్థితి. అలాంటి ట్రాక్ టర్ నడిరోడ్డుపై తిరుగుతున్నా పట్టించు కనే నాధుడే కరువయ్యారు. అక్రమ ఇసుక

• వివరాలు 2లో

బనగానపల్లెలో..
ఇళ్ల పట్టాల పంపిణీకి భూమి పూజ

- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

బనగానపల్లె, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :
బనగానపల్లె పట్టణంలోని అవుకు మెట్ట ప్రాంతంలో ఇళ్ల పట్టాల పంపిణీకి సంబంధించి భూమి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖమంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎస్ ఆర్ బి సి కార్యా లయం సమీపంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి స్థానిక పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాంతానికి సంబంధించిన రెవెన్యూ మ్యాపులను సమగ్రంగా పరిశీలిస్తూ, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ప్రజల సంక్షేమంపై తన అంకితభావాన్ని చాటుతూ, మంత్రి స్వయంగా జేసీబీ నడిపి జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ చర్య స్థానిక ప్రజల్లో ఉత్సాహాన్ని నింపింది. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సేవలను స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరేంద్ర నాథ్ రెడ్డి, ఎంపీడీవో నాగరాజు డిప్యూటీ ఎంపీడీవో బాలాంజనేయులు పంచాయతీ రాజ్ డి ఈ నాగ శ్రీనివాసులు, తహసీల్దార్ బత్తుల నారాయణరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ డీఈ మధుసూదన్ హౌసింగ్ డిఇ కృష్ణారెడ్డి గ్రామపంచాయతీ ఈవో బొమ్మిరెడ్డి సతీష్ కుమార్ రెడ్డి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ హౌసింగ్ ఏ ఈ బాలచంద్రుడు పంచాయతీ రాజ్ ఏఈ వెంకటరమణ కరెంట్ ఏఈ శ్రీనివాసులు గజ్జప్ప లతో పాటు వివిధ శాఖల అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

చోరీ కేసులో.. దొంగలు అరెస్ట్..!

దొంగలించబడిన మొత్తం సొత్తు రికవరీ.
కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్
కర్నూలు అర్బన్ ఏప్రిల్ 1
ప్రభాతవార్త :
20 తులాల బంగారు ఆభరణాలు, 10 తులాల వెండి ఆభరణాలు రికవరి చేసిన కర్నూలు పోలీసులు. కర్నూలు డిఎస్పీ కార్యాలయం లో నిందితుల వివరాలను వెల్లడించిన కర్నూలు డిఎస్పీ. వివరాల్లోకి వెళితే కర్నూల్ నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి లోని అమీన్ అబ్బాస్ నగర్ కు చెందిన వెంకట సుబ్బయ్య పేపర్ మిల్ లో పని చేస్తూ రిటైర్ అయ్యారు. ఒక కార్యం నిమిత్తం 2026 మార్చి 27 న న కడప కు వెళ్ళాడు. 2026 మార్చి 29 అర్ధ రాత్రి సమయం లో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వారి ఇంటి తాళాలు పగులకొట్టి ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించారు. ఇంటిలోని బీరువా తాళాలు పగులగొట్టి అందులోని సుమారు 20 తులాల బంగారు ఆభరణాలు, 10 తులాల వెండి ఆభరణాలు దొంగలించుకోపోయారన్న ఫిర్యాదు పై కర్నూలు నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు పరిచారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూల్ డిఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు నాల్గవ పట్టణ సిఐ విక్రమసింహ, కర్నూలు త్రీ టౌన్

సిఐ శేషయ్య, ఎస్సై చంద్ర శేఖర్ రెడ్డి, క్రైమ్ పార్టీ పోలీసులు మురళీధర్, సుబ్బారాయుడు, వాసు, సుంకన్న, చెంచన్న, శేఖర్ లు ప్రత్యేక బృందాలుగా ఏర్పడ్డారు. దర్యాప్తులో భాగంగా అందుబాటులో ఉన్న సీసీ టీవీ ఫుటేజ్ లను పరిశీలించారు. దొంగతనానికి పాల్పడిన నిందితులు బాలాజీ నగర్ లో నివాసముండే ఇద్దరు మైనర్ లుగా గుర్తించారు. ఈ రోజు ఉదయం మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద వారిని అరెస్ట్ చేశారు. వారి నుండి దొంగతనం చేయబడిన మొత్తం సొత్తును రికవరీ చేసి వారిని జువైనల్ జస్టిస్ బోర్డు ముందు హాజరు పరిచారు.వీరు గతం లో కర్నూల్ 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లో గణేష్ నగర్ నందు ఆర్టీసీ డిఎం వారి ఇంట్లో కూడా దొంగతనానికి పాల్పడ్డారు. పోలీసు వారు ముఖ్యంగా ప్రజలకు తెలియజేస్తున్న విషయం ఏమిటంటేఎందాకాలం అని ఇంటికి తాళాలు వేసి ఆరుబయట /ఇంటి మీద పడుకొనే వారు, బయటి ప్రాంతాలకు వెళ్ళేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మన అజాగ్రత్త దొంగలకు ఆదాయం వనరు అని, అప్రమత్తంగా ఉండాలని కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అన్న క్యాంటీన్ల మెరుగుదలపై దృష్టి

– సీఈవో వంశీధర్, కమిషనర్ పి విశ్వనాథ్
కర్నూల మున్సిపల్, ఏప్రిల్ 1,
ప్రభాతవార్తః
అన్నక్యాంటీన్లు మరింత మెరుగుపరిచి పేదలకు నాణ్యమైన ఆహారం అందించడంపై దృష్టిసారించాలని అన్నక్యాంటీన్ల చారిటబుల్ ట్రస్ట్ సీఈవో పోతుల వంశీధర్ సూచించారు. స్థానిక ఎస్బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో అన్నక్యాంటీన్ల స్థాయి సలహా సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లాలోని మున్సిపాలిటిల కమిషనర్లతో పాటు నందికోట్కూరు మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు. కమిటీల ఏర్పాటు, అన్నక్యాంటీన్ల విస్తరణ సేవల మెరుగుదలపై చర్చలు జరిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు మూడుపూటల భోజనం అందించే అన్నక్యాంటీన్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు. ప్రభుత్వం ఒక్కొక్క వ్యక్తికి మూడుపూటలకు రూ.75లు ఖర్చుచేస్తు కేవలం రూ.15లకే ఆహారం అందించడం గొప్ప కార్యక్రమం అన్నారు. సిబ బ్బంది సమయపాలన పాటిస్తు రుచికర వంటలు చేయడంతో పాటు పరిశుభ్రత కచ్చితంగా పాటించాలన్నారు. సమావేశంలో సలహామండలి సభ్యులు పలుసూచనలు చేసి సేవల మెరుగుదలకు సహకరించాలని అభిప్రాయపడ్డారు.

పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను..
వదిలేసిన పోలీసులు..!

ఆదోని క్రైమ్ ఏప్రిల్ 1, ప్రభాతవార్త :
ఆదోని పట్టణంలో ఓ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకున్న పోలీసులు, నాలుగు రోజుల కిందట పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి వారి వద్ద ఉన్న డబ్బును తీసుకొని ఎటువంటి కేసు నమోదు చేయకుండా పోలీసులు వెనక్కి పంపినట్టు విశ్వసనీయ సమాచారం.

లేబర్ కోడుల అమలుతో.. బిజెపి పతనం తప్పదు..!

కర్నూలు సీటీ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : భారత ప్రభుత్వం ఏప్రిల్ 1 నుండి దేశవ్యాప్తంగా అమలు చేయనున్న లేబర్ కోడ్లను రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాల తలపెట్టిన బ్లాక్ డే దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐటియుసి సిఐటియు ఐఎఫ్టియు, ఏ ఐ యు టి యు సి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వందలాది మంది కార్మికులు నల్లజెండాలు పట్టుకొని,నల్ల కండువాలు ధరించి జరిగిన ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ నగర కార్యదర్శి బి వెంకటేష్ సిఐటి యు నగర కార్యదర్శి విజయ్ అధ్యక్షతన ప్రదర్శన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. మునెప్ప,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి. అంజిబాబు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.లెనిన్ బాబు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం బ్రిటిష్ కాలం నుంచి కార్మిక వర్గం సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, లేబర్ రిఫార్మ్స్ పేరుతో ఈజీ ఆఫ్ ద డూయింగ్ బిజినెస్ పాలసీ తో నాలుగు లేబర్ కోడలను కార్మిక సంఘాలతో ఎలాంటి చర్చ జరపకుండా ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ నిర్వహించకుండా ఏకపక్షంగా మందబలంతో ఒక్క శాతం ఉన్న ధనవంతులు, కార్పొరేట్ల ప్రయోజనాల కొరకు తీసుకుని వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక హక్కులను కాలరాసే అటువంటి నాలుగు లేబర్ కోడలను రద్దు చేయించేందుకు 44 కార్మిక చట్టాలు అమలు చేసేందుకు భారత కార్మిక వర్గం భవిష్యత్తులో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐయు టియుసి జిల్లా కార్యదర్శి ఎం.నాగన్న, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి తిరుపాలు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి జి.చంద్రశేఖర్, ఎస్ రంజాబి, ఏ ఈశ్వర్,ఎన్. మనోహర్ మాణిక్యం టి. రామాంజనేయులు ఆర్ కృష్ణారెడ్డి ఏ ఈశ్వర్ పురుషోత్తం సిఐటియు నగర నాయకులు నర్సింలు న్యూ సిటీ కార్యదర్శి నాగేష్,అబ్దుల్ దేశాయ్, గోపాల్ రాముడు రాజశేఖర్ మైము ద్ రాధాకృష్ణ, ఐఎఫ్టియు నాయకులు రాజు అరుణ్ తదితరులు నాయకత్వం వహించారు.

ఐపీఎల్ బెట్టింగ్‌కు.. ప్రజాప్రతినిధి..గ్రీన్ సిగ్నల్..?

(మొదటి పేజీ తరువాయి) : నిర్వహిస్తున్నట్లు సమాచారం. హెడ్ కోచ్ గా ఉన్న వ్యక్తి తనకు అడ్డు లేకుండా చేసుకునేందుకు ప్రజాప్రతినిధికి రూ 30 లక్షలు డీల్ కుదుర్చుకొని ముందస్తుగా రూ 10 లక్షలు ఇచ్చినట్లు సమాచారం. ఈ డీల్ కుదర్చడానికి ఇటీవల తరచు వివాదాలకు కారకుడు అవుతున్న ఓ నాయకుడితో పాటు మరోఇద్దరు బాగస్థులని పట్టణంలో గుప్పుమంటున్నాయి. కూటమి ప్రభుత్వం లో అసాంఘిక కార్యక్రమాలకు తావు ఇవ్వమని పై కి చెబుతున్న అంతర్గతంగా ప్రజల సంక్షేమం కంటే ప్రజల జీవితాలను నాశనం అయిన మాకేంటి అంటూ, వ్యక్తిగత ఆదాయం సంక్షేమానికి శ్రీకారం చుట్టుకోవడం పట్లప్రజలు చీదరించుకుంటున్నారు. బెట్టింగ్ నిర్వాహకులను పోలీస్ యంత్రాంగం ఆదిలోనే భరతం పట్టి యువత చెడుమార్గంలో నడవకుండా చూడాల్సిన బాధ్యత ఉంది.

ఆయన పేరు వింటే.. అధికారులు హడల్..!

(మొదటి పేజీ తరువాయి) : పెట్టాల్సిన ముఖ్యమైన శాఖ మైనింగ్‌శాఖ అక్రమ ఇసుక రవాణా వందలాది ట్రాక్టర్‌లు తుంగభద్ర నది నుండి తరలిస్తుంటూ మైనింగ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు నిద్రావస్థలో ఉన్నారని తెలుసో ్తంది. పలుమార్లు అయా గ్రామాల ప్రజలు మైనింగ్‌శాఖ అధికారులకు తెలిపినా ఫలితం లేదన్నారు. ఇదంతా చుస్తుంటే మైనింగ్‌శాఖ అధికారులకు భారీ మొత్తం ముట్టినందుకే వారు నిర్లక్ష్యపు నీడలో విధులు నిర్వహిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. కొత్తవాహనం కొంటేనే రిజిష్టర్ చేసుకోవాలని అలా చేసుకున్న వాహనాలకు మాత్రమే రోడ్డుపై తిరగడానికి పరిమితులున్నాయని అందరికి తెలిసిందే. అదే క్రమంలో నందవరంలో జరుగుతున్నటువంటి అక్రమ ఇసుక రవాణాకు సుమారు పది నుండి 25 ట్రాక్టర్‌లకు ఏ ఒక్క ట్రాక్టర్‌కు రిజిష్టర్ నంబరు లేకుండా రోడ్లపై అక్రమ ఇసుక రవాణా చేస్తున్నాయి. ఆదోని డివిజన్‌లో ఉన్నటువంటి రోడ్డు రవాణాశాఖ అధికారి మాత్రం నందవరం మండలం తుంగభద్ర నది వైపు కన్నెత్తిచూడడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం తుంగభద్ర నదిలో జరుగుతున్నటువంటి నదికైరవాడి, నాగలదిన్నె, గురజాల గ్రామాల్లో అక్రమ ఇసుక రవాణాపై నిఘా ఉంచి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌లను సీజ్ చేసి టీడీపీ అక్రమ ఇసుక డాన్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. **ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర వివరణః** అక్రమ ఇసుక రవాణాపై స్థానిక ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చిరంజీవిని వార్త ప్రతినిధి వివరణ కోరగా అక్కడ జరుగుతున్న ఇసుక రవాణాపై నాకు సమాచారం అందినది వెంటనే పోలీస్ సిబ్బందిని అక్కడికి పంపి ట్రాక్టర్‌లను సీజ్ చేశామని తెలిపారు. రోడ్డు రవాణాశాఖ, మైనింగ్‌శాఖ వివరణః రిజిష్టర్ లేని ట్రాక్టర్‌లు రోడ్డుపై ఇష్టానుసారంగా ఇసుక రవాణాచేస్తున్న విషయంపై ఆదోని రోడ్డు రవాణాశాఖ అధికారిని కర్నూలు మైనింగ్‌శాఖ ఈడి అధికారిని వివరణ కోరడానికి పలుమార్లు చరవాణి ద్వారా ప్రయత్నించినా ఫలితం లేకపోయింది.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

దేవనకొండ, ఏప్రిల్ 01, ప్రభాతవార్త; మండలంలోని పి.కోటకొండ గ్రామంలో బుధవారం టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేపట్టారు. ఆలూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మల్లెపల్లి రంగడు ముఖ్య అతిథిగా పాల్గొని పింఛన్లను లబ్ధిదారులకు అందించారు. ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ప్రతినెలా 1వ తేదీనే పింఛన్‌దారులకు పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. లబ్ధిదారులకు ఎన్టీఆర్ పింఛన్‌లు భరోసానిస్తాయన్నారు. పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

వైభవంగా పౌర్ణమి వేడుకలు

బనగానపల్లె, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంలో బుధవారం పౌర్ణమి సందర్భంగా విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారి మూల మూర్తికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం అమ్మవారి ఉత్సవ మూర్తికి విశేష అలంకరణ చేసి పల్లకీ సేవను నిర్వహించారు. తదనంతరం సహస్ర దీపాలంకరణ సేవను అంగరంగ వైభవంగా నిర్వహించగా, ఆలయం పరిసరాలు దీపాలతో ప్రకాశవంతంగా మారాయి. అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.

శ్రీగిరిలో ఘనంగా అక్క మహాదేవి జయంతి

శ్రీశైలం ప్రాజెక్టు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : శ్రీశైలం మల్లికార్జున స్వామి వారి పరమ భక్తులలో ఒకరైన శివ శరణు అక్కమహాదేవి జయంతోత్సవం బుధవారం నాడు ఆలయ ప్రాంగణంలో ఉదయం సాంప్రదాయబద్ధంగా నిర్వహించడం జరిగింది. జయంతి వేడుకల్లో శ్రీశైలందేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు,అర్చక స్వాములు పాల్గొన్నారు. అక్కమహాదేవి వారికి పంచామృత అభిషేకం, జలాభిషేకం, తదితర పూజలు నిర్వహించారు. కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ నిర్వహించడం జరిగింది. కాగా 12వ శతాబ్దంలో కన్నడ ప్రాంతాల శివ శరణులుగా ప్రసిద్ధి పొందిన మహా భక్తులలో అక్కమహాదేవి ఒకరు. వీరనారీగా పేరు పొందిన అక్కమహాదేవి శ్రీశైలం మల్లికార్జున స్వామి వారిని తమ బాగా స్వామిగా భావించి తరించింది. అక్కమహాదేవి తన జీవితపు చివరి రోజుల్లోన శ్రీశైలం లోని గడిపింది. అక్కమహాదేవి జయంతిని పురస్కరించుకొని సాయంకాలం బ్రమరి కళావేదికపై అక్కా మహాదేవి జీవిత విశేషాలపై డా.ఎం.మహంతయ్య వారి ప్రవచన నిర్వహించడం జరిగింది.

పీఏడిపై డయాబెటిస్ బాధితులకు అవగాహన అవసరం

కర్నూలు హాస్పటల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గే పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ పై అవగాహన చాలా అవసరమని వాస్క్యులర్ సర్జన్ డా. ఎస్ శ్రీకాంత్ రాజు తెలిపారు. కర్నూలులో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, ఈ సమస్య డయాబెటిస్ ఉన్నవారిలో వేగంగా పెరుగుతోందన్నారు. డయాబెటిస్ వల్ల చిన్నగాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందని, కొందరిలో నరాల సమస్య కారణంగా నొప్పి తెలియకపోవచ్చని చెప్పారు. నడిచేటప్పుడు కాళ్లనొప్పి, అలసట, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించి చికిత్స పొందవచ్చని తెలిపారు. రక్త చక్కెర నియంత్రణ, పొగతాగడం మానడం,అవసరమైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు తీసుకోవడం ద్వారా కాలుకోల్పోయే ప్రమాదాన్ని నివారించవచ్చని డా. శ్రీకాంత్ రాజు స్పష్టం చేశారు.

మిట్ట కందల మహాబూతుల్లా ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ

ఆత్మకూరు ఏప్రిల్ 1 ప్రభాతవార్త : ఎన్టీఆర్ భరోసా నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం పట్టణంలోని 8.వ. వార్డు 9వ వార్డుల పరిధిలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డు కౌన్సిలర్ మిట్ట కందల మహబుతుల్లా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పురపాలక సంఘం కమిషనర్ ఓబులేసు, ఆత్మకూరు సింగిల్ విండో చైర్మన్ ఏ. షాబుద్దీన్ లు పెన్షన్ పంపిణీ చేపట్టారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మిట్ట కందల మహబ్ తుల మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో వార్డుల పరిధిలో నూతన పెన్షన్లు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు ముఖ్యంగా నిరుపేదలకు వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వారి కుటుంబాల అవసరాల కోసం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు ఈ అవకాశం కల్పించిన శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి వార్డు ప్రజల తరఫున మిట్ట కందాల మహబతుల్లా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సచివాలయ సిబ్బంది భారతి, ముబాసిరా, సుల్తానా, పాణ్యం షఫీ, వరాల కరిముల్లా, పాల్గొన్నారు

వేసవి.. గ్లాసు మంచినీళ్లు ఇస్తే ఎంతో పుణ్యం..!

కోవెలకుంట్ల, ఏప్రిల్ 1,ప్రభాతవార్త : వేసవి తాపము నానాటికి అదికము అవుతున్న తరుణంలో పట్టెడు అన్నము పెట్టడము కంటే గ్లాసు మంచినీళ్లు ఇస్తే ఎంతో పుణ్యముని సర్కిల్ ఇంస్పెక్టరు హనుమంతునాయక్ అన్నారు.బుదవారము స్థానిక సర్కిల్ కార్యాలయం ముంగిట ఇందిరా ఫంక్షన్ హాలు యజమాని గొల్లవెంకటేశ్వర్లు ఏర్పాటు చేసిన చలివేంద్రమును యస్ఐ మల్లికార్జునరెడ్డితోకలిసి సిఐ హనుమంతు నాయక్ ప్రారంబించారు. బాటసారులకు చల్లని మిరల్ వాటరు పోసి వారి దాహార్తిని తీర్చారు.అనంతరము సిఐ మాట్లాడుతూ కోవెలకుంట్ల సర్కిల్ కార్యాలయం గ్రామ నడిబొడ్డున ఉన్నదని చుట్టు ఉన్న పల్లెల నుండి ప్రయానికులు ఇక్కడే దిగి వారి పనులు చేసుకుని తిరిగి ఇక్కడే వాహనాలు ఎక్కుతారని అసమయంలో ముఖ్యంగా వేసవికాబట్టి దాహము వేస్తుందని అందుకే ఇందిరా ఫంక్షన్ హాలు యజమానిని కోరగనే ఇక్కడ చల్లని మినరల్ వాటరుతో చలివేంద్రము ఏర్పాటు చేశారని అందుకు పోలీసు శాఖ తరుపున దన్యవాదాలని చెప్పారు. వేసవిలో గ్లాసు మంచి నీళ్లు ఇస్తే ఎంతో పుణ్యమని చెప్పారు.

వైభవంగా శ్రీరామాలయ వార్షికోత్సవ బ్రహోత్సతవాలు

కర్నూల విద్య, ఏప్రిల్ 1, ప్రభాతవార్తః పాతనగరంలో మైన్ బజారులో 200 సంవత్సరాల క్రితం ఎలుకూరు వంశస్థుల వారిచే నిర్మించబడిన గత సంవత్సరం 100 సంవత్సరాల వార్షిక బ్రహ్మోత్సవాలు నిర వ్హించుకున్న పేట రామాలయంలో బుధవారం చైత్రశుద్ధ పౌర్ణమి సందర్భంగా 101వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రధాన అర్చకులు మాళిగి హనుమేషాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి సు ప్రభాతసేవ, మహాభిషేకం, స్వామివారికి ప్రత్యేకంగా నాగవల్లీ పత్రాలతో (తమలపాకులు) ప్రత్యేక అలంకరణ చేశారు. కడప వాస్తవ్యులు సుధా పండితులు మాళిగి విద్యానిధి అచార్యుల ఆద్వంలో ఋత్వికరణం, బ్రహ్మోత్సవాల ప్రారంభాన్ని సూచిస్తు ధ్వజారోహణం దేవతా ప్రతిష్టన, వాహన పూజలు చేశారు. తర్వాత కమిటీ సభ్యులతో కలిసి సామూహిక ఉంజల్ సేవ నిర్వహించారు. అనంతరం ప్రముఖ రియల్ ఎస్టేట్ అధినేత బికే సింగ్ సౌజన్యంతో అన్నప్రసాద, శంకర్ మిఠాయి వారి సహకారంతో స్వీట్ వితరణ చేయడం జరిగింది. కార్య క్రమంలో రాంమూర్తి ఆచార్య, రాఘవేంద్రమూర్తి, గురురాజ, సునీల్ అచ్యుత, వెంకటేష్, సత్యప్రియ, వేదవ్యాస, జయతీర్థ, ధృవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్లలో వైభవంగా సీతారాముల కళ్యాణం

కొలిమిగుండ్ల, ఏప్రిల్ 1, ప్రభాతవార్తః కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని నాయి బ్రహ్మణుల కాలనీలో ఉన్న సీతారాముల దేవాలయంలో బుధవారం మేకల సూర్యనారాయణరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణంలో పురోహితులు రాఘవేంద్రప్రసాద్, నరసింహయ్య బ్రహ్మణులచే కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తాదులకు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకళ్యాణానికి గ్రామంలోని భక్తాదులందరు పాల్గొని సీతారాముల కళ్యాణాన్ని వీక్షించారు. ఈకార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ జయనాయక్, దేవినేని నాయుడు, పోరెడ్డి మధుసూధన్‌రెడ్డి, బెలుం సత్యనారాయణరెడ్డి గొగ్గడి శివశంకర్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేశ్వర్‌రావు, బైక్ మెకానిక్ మధు, రాముడు, గ్రామపెద్దలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీరాముడు ప్రతిష్టించిన శివలింగమే శ్రీరామలింగేశ్వరుడు..

: నేడు కందుకూరులో రామలింగేశ్వరస్వామి మహారథోత్సవం..

కందుకూరు (కోసిగి), ఏప్రిల్ 1, ప్రభాతవార్త : కోసిగి మండలంలోని తుంగభద్ర నదీ తీరంలో పాత కందుకూరు ప్రాంతంలో వెలసిన శ్రీరామలింగేశ్వరుడికి ప్రత్యేకత నెలకుంది..ఆనాడు శ్రీరాముడు ఇక్కడ విశ్రమించి ప్రతిష్టించిన శివలింగమే శ్రీరామలింగేశ్వరుడిగా ప్రఖ్యాతి చెందుతున్నట్లు నానుడి.ఇక్కడ ఆలయం నిర్మించడంతో పాటు నూతనంగా రథంను సిద్ధం చేసి ఉత్సవాలను జరిపించేందుకు ఆలయ కమిటీ సిద్ధం చేసారు.. ఇందులో భాగంగానే నేడు గురువారం ఇక్కడ ఉత్సవాలను జరిపించేందుకు అన్ని ఏర్పాట్లు చేసారు.. ఈ రామలింగేశ్వర స్వామి దేవాలయం సమీపంలో ఉన్న తుంగభద్ర నదిలో జలాభిషేకం చేసేందుకు ప్రసిద్ద పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి ప్రతి శ్రావణమాసంలో ఇక్కడి వస్తుండడంతో ఈ ప్రాంతానికి ఎంతో మహత్తు ఏర్పడినట్లు ఆలయ పెద్దలు చెబుతున్నారు.. ఇక ఈ కార్యక్రమాలు వీరతపస్వీ వీరభద్ర శివాచార్య మహాస్వామి, అభినవ మహంత మహాస్వామిల చేతుల మీదుగా ఈ మహోత్సవాలు నిర్వహించబడునని కమిటీ కార్యదర్శి బెట్టన్నగౌడ్ తెలిపారు.. అంతేకాక ముఖ్య అతిధులుగా మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి, సీతారామిరెడి , ప్రదీప్‌రెడ్డి, ధరణీధర్‌రెడ్డి, మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి, రాయచూరు ఎంఎల్ఎ, రాయచూరు గ్రామీణ ఎంఎల్ఎ లు అఖిల భారత వీరశైవ మహాసభ ఉపాధ్యక్షులు మీర్జాపూర్ చంద్రశేఖరప్పగౌడ్‌లు హాజరవుతున్నట్లు తెలిపారు..కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావలెనని ఆలయ కమిటీ సభ్యులు కోరారు..

చెర్లోపల్లెలో హనుమత్ నవగ్రహ, ధ్వజ,శిఖర ప్రతిష్ట మహోత్సవంలో మంత్రి బీసీ

అవుకు రూరల్, ఏప్రిల్ 1, ప్రభాతార్తః అవకు మండలం చెర్లోపల్లి గ్రామంలో శ్రీగణపతి శ్రీఉమా భోగమల్లేశ్వర, శ్రీలక్ష్మీ చెన్నకేశవ, శ్రీసీతారామ, లక్ష్మణ, హనుమత్, నవగ్రహ, ధ్వజ శిఖర ప్రతిష్ట మహోత్సవంలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి దంపతులకు స్థానిక ప్రజలు, భక్తులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈసందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి దంపతులు కార్యక్రమంలో పాలుపంచుకొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి అర్చకుల నుంచి వేద ఆశీర్వాదం పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు.

8వ ఇంటర్ ఐఐఐటీ స్పోర్ట్స్ మీట్ 2026

కర్నూలు విద్య, ఏప్రిల్ 1, ప్రభాతవార్తః భారతదేశ వ్యాప్తంగా ఉన్న ఐఐఐటీల విద్యార్థులను ఒకచోట చేర్చే మూడు రోజుల (ఏప్రిల్ 2 నుండి 4 వరకు) క్రీడా కార్యక్రమానికి 8వ ఇంటర్ ఐఐఐటీ స్పోర్ట్స్ మీట్-2026 (ఇండోర్ స్పోర్ట్స్)ను నిర్వహిస్తున్నందుకు ఇండియన్ ఇనిస్టిట్యూట్ అఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ కర్నూలు గర్విస్తోంది. కార్యక్రమంలో 15 ఐఐఐటీల నుండి ఉత్సాహభరితమైన భాగస్వామ్యం ఉంటుంది. మొత్తం 357 మంది క్రీడాకారులు వివిధ ఇండోర్ క్రీడా పోటీల్లో పాల్గొంటారు. ఈస్పోర్ట్స్ మీట్‌లో బ్యాడ్మింటన్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, క్యారమ్స్ చెస్ క్రీడల్లో పోటీలుంటాయి. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, జట్టు స్ఫూర్తి, నాయకత్వం మరియు ఆరోగ్యకరమై పోటీతత్వాన్ని ప్రోత్సహించడమే లక్ష్యం. అన్ని క్రీడల్లో లీగ్ మ్యాచ్‌లు, నాకౌట్ రౌండ్‌లు, ఫైనల్స్ ఉంటాయి. ముగింపు వేడుకల్లో విజేతలకు, రన్నప్‌లకు ట్రోఫీలు, పతకాలు, సర్టిఫికెటులు ప్రధానం చేయబడతాయి. ఈపోటీలు వివిధ ఐఐఐటిలకు చెందిన విద్యార్థులకు ఒకరితో ఒకరు కలిసిమెలసి ఉండ టానికి సహకరించుకోవడానికి, విద్యావిషయాలకు అతీతంగా శాశ్వత స్నేహబంధాలను పెంచుకోవడానికి ఒక అవకాశం కల్పిస్తాయి. సాంకేతిక విద్యతో పాటు శారీరక ధృడత్వం, మానసిక బలం యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది. ఈకార్యక్రమం గొప్ప విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల నగదు పంపిణి

నందవరం, ఏప్రిల్ 1, ప్రభాతవార్తః ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మండల కేంద్రమైన నందవరంలో శరవేగంగా సాగింది. ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు బూత్ నం.37లో వార్డు ఇంచార్జీ బెలగల్ జగదీష్ ఎన్టీర్ భరోసా పెన్షన్లు ఇంటింటికి తిరిగి సచివాలయ అధికారులతో కలిసి నగదును అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సామాన్యులకు ప్రతిఒక్కరికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం పలురకాలుగా లబ్దిచేకూరుస్తుందన్నారు. మండలం తరుపున ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

భక్తుల కోసం చలువ పందిళ్లు ఏర్పాటు

మహానంది, ఏప్రిల్ 1, ప్రభాతవార్తః భక్తులను వేసవి తాపం నుండి కాపాడేందుకు దేవస్థానం అధికారి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. వేసవి ఎక్కువగా ఉండడంతో మహానందీశ్వర సహిత కామేశ్వరీదేవి అమ్మవార్ల దర్శనార్థమై వచ్చే భక్తల కోసం చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేయడంతో దర్శనం అనంతరం భక్తులు ఎటువంటి ఎండ తీవ్రతకు గురికాకుండా ప్రశాంతంగా వెళ్తున్నారు. అంతేకాకుండా కాళ్లు కాలకుండా మ్యాట్‌లను ఏర్పాటు చేయడంతో ఆలయ అధికారుల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మైపర్‌లో ఎండోమెట్రియోసిస్‌పై అవగాహన

కర్నూలు విద్య, ఏప్రిల్ 1, ప్రభాతవార్తః మదర్ థెరిసా ఇన్‌స్టిట్యూట్ అఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ కర్నూలు ఫార్మసీ ప్రాక్టీస్ విభాగం ఓబిజీ సొసైటి, పబ్లిక్ అవేర్‌నెస్ సహకారంతో ఎండోమెట్రి యోసిస్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం మహిళల్లో కనిపించే ఎండోమెట్రియోసిస్ అనే దీర్ఘకాలిక వ్యాధి గురించి విద్యార్థుల్లో అవగాహన కల్పించడం, ఈవ్యాధి మహి ళల శారీరక,మానసిక ప్రసవన ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ముందస్తు లక్షణాల గుర్తింపు, త్వరిత నిర్ధారణ, సరైన చికిత్స అవగాహన పెంపొందించడం ఈకార్యక్రమ లక్ష్యం. కార్యక్రమంలో గైనకాలజీ, అబ్స్ట్రెట్రిక్స్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు డా.సుధారాణి, డా.వెంకట్ రమణ, డా.మమతలు పాల్గొని విద్యార్థులకు వివరించారు. ఎండోమెట్రిమోసిస్ యొక్క పాథో ఫిజియాలజి లక్షణాలు, దాని ప్రభావాలు వివరించారు. ఈవ్యాధి నిర్ధారణలో ఉన్న సవాళ్ళను వివరించి అల్ట్రాసౌండ్, ఎంఆర్ఐ, లాపరోస్కోపీ వంటి అధునిక నిర్ధారణ పద్ధతుల ప్రాముఖ్యతను తెలిపారు. ముందస్తు అవగాహన, సమయానుకూల చికిత్స ద్వారా ఈ వ్యాధిని నియంత్రించవచ్చని నిపుణులు తెలిపారు.

వెల్దుర్తి ఎంపీడీవో గా చంద్రశేఖర్ రెడ్డి

వెల్దుర్తి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : వెల్దుర్తి ఎంపీడీవో గా చంద్రశేఖర్ రెడ్డి బుధవారం పదవీబాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పరిచయం చేసుకున్నారు. వెల్దుర్తి ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న సుహాసినమ్మ మార్చి 31న పదవీవిరమణ చేయడంతో ఆమె స్థానంలో చంద్రశేఖర్ రెడ్డి పదవీ బాధ్యతలు తీసుకున్నారు. నూతన ఎంపీడీఓ మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానన్నారు

గజ్జహళ్లిలో పోతులింగేశ్వరస్వామి ఉచ్చాయోత్సవం

హొళగుంద, ఏప్రిల్ 01, ప్రభాతవార్త; మండలంలోని గజ్జహళ్లి గ్రామంలో శ్రీ పోతులింగేశ్వరస్వామి ఉచ్చాయోత్సవం, పల్లకిసేవను గ్రామస్తులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని అలంకరించి పల్లకిలో గ్రామ వీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమలంట గ్రామలంఓని భక్తులు, మహిళలు, యువకులు భారీగా పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారికి మంగళహారతులు సమర్పించారు. పల్లకి ఊరేగింపు సందర్భంగా సంప్రదాయ వాయిద్యాలతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. గ్రామపెద్దలు, యువకులు కలిసి ఉత్సవ ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించగా ఎలాంటి అవాంతరాలు లేకుండా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

-లింగంపల్లిలో భక్తి జోరు.. ఘనంగా దేవతల కుంభోత్సవం.. : మండలంలోని లింగంపల్లి గ్రామంలో శ్రీ కొల్లాపురమ్మదేవి, శ్రీ సుంకాలమ్మదేవి, శ్రీ రాములమ్మదేవి కుంభోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవం గ్రామ సంప్రదాయం, భక్తి పరవశానికి ప్రతీకగా నిలిచింది. ఉదయం నుంచే గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అర్చకులు ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కుంభోత్సవం గ్రామంలో ఆనందోత్సవాల నడుమ విజయవంతంగా ముగిసింది.

ప్రతిష్ట మహోత్సవంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

పాములపాడు, ఏప్రిల్ 1, ప్రభాతవార్తః పాములపాడు మండలం ఇస్కాల గ్రామంలో శ్రీశ్రీశ్రీ జంబులా పరమేశ్వరీ, సుంకులా పరమేశ్వరీ, మారెమ్మ తల్లి అమ్మవార్ల గుళ్ళ ప్రతిష్ట మహోత్సవానికి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ముఖ్యఅతిథులుగా హాజరై ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. గ్రామంలో ఈప్రతిష్ట మహోత్సవాన్ని ఐదురోజులపాటు నిర్వహిస్తున్నారు. ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే హాజరయి ప్రజలు సుఖసంతోషాలతో వుండాలని, మంచి పంటలు రావాలని పూజలు నిర్వహించారు. యదవ సంఘం డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, నీటి సంఘం అధ్యక్షులు తిమ్మారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు హరినాథ్‌రెడ్డి, సొసైటి చైర్మన్ గోవిందు, ఇస్కాల గ్రామనాయకులు ఏర్వ నాగలక్ష్మీరెడ్డి, రమణారెడ్డి, లింగస్వామి, వివిధ గ్రామాల నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, పూసల కృష్ణయ్య, శివశంకర్ స్వామి, బాలమల్లేశ్వర్‌రెడ్డి, వరప్రసాద్, అడ్వకేట్ బతుకులయ్య, మేకల భాస్కర్ పాల్గొన్నారు.

పదవికాలం ముగిసినా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర

కొత్తపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్తః రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్‌లు పదవికాలం నేటితో ముగియనున్న నేపథ్యంలో మండలంలోని ఎదురుపాడు గ్రామంలో గత ఐదేళ్లుగా జరిగిన అభివృద్ధిపై బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఆయన అండదండలతో సర్పంచ్ షేక్ నాజియా భర్త రహంతుల్లా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ఆదర్శవంతమైన పాలన అందించారు. తమ ఐదేళ్ళ కాలంలో సర్పంచ్ రాజకీయాలకు అతీతంగా ప్రతిగడపకు సంక్షేమాన్ని చేర్చారు. ప్రధానంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఏళ్ళతరబడి పీడిస్తున్న లోఓల్టేజ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించి ప్రజల మన్ననలు పొందారు. గ్రామంలో భూగర్భజాలాలు తగ్గి నీటి ఎద్దడి ఏర్పడినప్పుడు వెనకాడకుండా ఎస్సీ, బీసీ కాలనీల్లో బోర్లు వేయించి

చెంచుగూడెంలో ఇంటింటికి కొళాయి ఏర్పాటు చేసి ప్రజల కష్టాలు తీర్చారు. అలాగే పాఠశాల రహదారి నిర్మాణం, బీసీ కాలనీ స్మశానవాటికకు నీటి సౌకర్యం జడ్‌వారి పల్లెలో మినరల్ వాటర్ ప్లాంట్, శ్మశానానికి దారి వంటి పనులు గ్రామ రూపురేఖలను మార్చివేశాయి. **బైరెడ్డి అడుగుజాడల్లో సంక్షేమబాటః** వైసీపీ యువనాయకుడు బైరెడ్డి సిద్దార్థరెడ్డి నాయకత్వంతో సర్పంచ్ నాజియా కరోనా వంటి విపత్కర సమయంలో ధైర్యంగా నిలబడ్డారు. ఎంపీపీ సింగారం వెంకటరమణ (రంగా) సహకారంతో ఇంటింటికి సరుకులు పంపిణీ చేసి అదార్‌కార్డులు లేని పేదలకు అధార్‌ను పుట్టించి సంక్షేమ పథకాలు, రేషన్‌కార్డుల అందేలా చేసి మానవత్వం చాటుకున్నారు. **పదవిముగిసినా సేవ కొనసాగుతుందిః** నేటితో పదవికాలం ముగుస్తున్న సందర్భంగా సర్పంచ్ షేక్ నాజియా, రహంతుల్లాలు మాట్లాడుతూ మా నాయకుడు బైరెడ్డి సిద్దార్థరెడ్డి ప్రోత్సాహం వల్ల గ్రామ అభివృద్ధి సాధ్యమయిందని పదవిలో ఉన్నా లేకపోయినా ఆయన నాయకత్వంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలుగా నిరంతరం ప్రజల వెంటే ఉంటామని స్పష్టం చేశారు. ఏదిఏమైనా పదవికాలం ముగిసేనాటికి ఎదురుపాడు గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు సర్పంచ్‌గా అవకాశం కల్పించిన బైరెడ్డి సిద్దార్థరెడ్డికి, గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పది పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అనురాధ

రుద్రవరం, ఏప్రిల్ 1, ప్రభాతవార్తః మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో జరిగిన పదవతరగతి వృత్తి విద్య పరీక్షలను రాష్ట్రస్థాయి పరిశీలకులు అనురాధ సందర్శించి బుధవారం తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆమె పరీక్షలు జరుగుతున్న విధానాని న్ని పరిశీలించి కేంద్రాలలో ఏర్పాటు చేసిన ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తు అక్కడి అధికారులకు పలు సూచనలు అందించారు. అనంతరం మండలపరిధిలోని రెడ్డిపల్లె, ఆర్ నాగులవరం గ్రామాల్లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థుల ప్రాథమిక సామార్థ్యాలను పరకిశీలించి అసంతృప్తి వ్యక్తపరిచారు. విద్యార్థులు ప్రాథమిక సామార్థ్యాలను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను అదేశించారు. ఆమె వెంట పది పరీక్షల సిట్టింగ్‌స్కాడ్ పోలా గురుప్రసాద్, పరీక్షల చీప్ సుధాకర్, డిపార్టుమెంటల్ అఫీసర్ నరసమ్మ తదితరులున్నారు.

గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లకు ఘన సన్మానం



కొత్తపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్తః మండల పరిధిలోని ముసలి మడుగు గ్రామంలో సర్పంచ్‌ల పదవికాలం నేటితో ముగియ నుండడంతో బుధవారం ముసలమడుగు గ్రామసచివాలయం లో గ్రామసర్పంచ్ శివపురం జమిలా బీ, ఉప సర్పంచ్ నాగన్న వార్డు మెంబర్లను, సచివాలయ సిబ్బంది, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈసన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఎంపీడీవో మేరి, జడ్పీటీసీ సోమల సుధాకర్‌రెడ్డిలు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితీల అభివృద్ధిలో గ్రామసర్పంచ్‌లు కీలకపాత్ర పోషించారన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపినందుకు సర్పంచ్ జమిలాబీ, ఉప సర్పంచ్ బంగి నాగన్నలన దుష్‌శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మాజీ వైస్ ఎంపీపీ మహాబూబ్ బాషా, డిప్యూటి ఎంపీడీవో సుబ్బారెడ్డి, ఎంపిటిసి ముబినా బేగం పాల్గొన్నారు.

ఉపాధి పనులు ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

రుద్రవరం, ఏప్రిల్ 1, ప్రభాతవార్తః మండల పరిధిలోని 21 గ్రామ పంచాయితీల్లో ఉపాధి హామి పనులు ప్రారంభమైనట్లు జాబ్‌కార్డు కలిగిన ప్రతిఒక్కరు ఉపాధి హామి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో భాగ్యలక్ష్మీ తెలిపారు. బుధవారం రుద్రవరం సమీపంలోని రంగారెడ్డి చెరువు కింద ఉన్న పంట కాల్వల్లో ఉపాధి పనులను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీడీవో భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ ఉపాధిహామి పనులు రోజుకు 2800 కూలీల లక్ష్యానికి గాను 1800 కూలీలు పనులకు వస్తున్నారన్నారు. వేసవిలో ఉపాధి కూలీలు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా తాగునీరు. నీడ వారికి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కూలీలు కూడ నిర్ణయించిన సమయానికి వెళ్లి ఉపాధి పనులు చేసుకోవాలన్నారు. ఆమె వెంట ఉపాధి ఈసీ సుబ్బన్న, ఫీల్డ్ అసిస్టెంట్‌లు నవీన్‌కుమార్ సిబ్బంది ఉన్నారు.

పింఛన్లను పెంచి పంపిణీ చేసిన ఘనత టిడిపిదే..



వెల్దుర్తి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కెఈ.శ్యాంబాబు ఆదేశాల మేరకు జిల్లా టిడిపి నాయకులు సుబ్బరాయుడు చేతుల మీదుగా బుధవారం వృద్ధాప్య వితంతు వికలాంగుల పింఛన్లు లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా పింఛన్లను పెంచి పంపిణీ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. అదేవిధంగా మండలంలోని గుంటుపల్లి గ్రామంలో గ్రామ టిడిపి నాయకులు ఈదుల వెంకట రాముడు ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో రవికిషోర్, పంచాయతీ కార్యదర్శి గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు భరోసా..ఎన్టీఆర్ భరోసా పింఛన్లు..

– పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలి – మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి



మంత్రాలయం, ఏప్రిల్ 01, ప్రభాతవార్త: పేదలకు భరోసా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మండలం లోని మాధవరం గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని పని చేస్తోందన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు, అర్హులైన ప్రతి ఒక్కరికీ గౌరవ ప్రదమైన జీవితం అందించాలనే సంకల్పంతో ఎన్టీఆర్ భరోసా వంటి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడం, ప్రతి ఇంటికి ఆర్థిక భద్రత కల్పించడం చంద్రబాబునాయుడి దూరదృష్టి పరిపాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి మరియు సంక్షేమం రెండు చక్రాలపై ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. లబ్ధిదారులు పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తనదృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఏపి ఎన్జీఓ తాలుకా జేఏసీ కార్యవర్గం ఎన్నిక

నందికొట్కూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: పట్టణంలోని ఎన్జీఓ భవనం నందు బుధవారం నిర్వహించిన తాలుకా జేఏసీ కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఇందులో ఏపీ జేఏసి చైర్మన్‌గా ఏ.రాముడు, వైస్ చైర్మన్‌లుగా ముర్తుజావలి (యుటిఎఫ్), స్వామినాథం (ఏపిటిఎఫ్), జనార్ధన్ (ఆర్‌టిసి), సెక్రటరీగా ఎన్.సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీగా ఎస్.ఆంజనేయులు (డిటిఎఫ్), ఈశ్వరయ్య (పెన్స్‌నర్స్ అధ్యక్షులు), కోశాధికారిగా ప్రత్యూష తో పాటు 8 మంది ఈసీ మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నంద్యాల జిల్లా ఏపి ఎన్జీవో సహాధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, నందికొట్కూరు ఏపీ ఎన్జీవో సహా అధ్యక్షులు రాజశేఖర్, కార్యవర్గ సభ్యులు చెంచన్న, రవికుమార్, వరలక్ష్మి, వెంకట లత, శ్రీనువాసులు, సుభాషిణి, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

జాతీయ సబ్ జూనియర్ హాకీ జట్టుకు తులసి ఎంపిక

నంద్యాల హాస్పటల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: పట్టణంలోని ఎస్.పి.జి. జూనియర్ కళాశాలలో సీఈసీ ద్వితీయసంవత్సరం చదవుతున్న విద్యార్థిని తులసీ జాతీయ స్థాయి యు–17 సబ్ జూనియర్ హాకీ జట్టుకు ఎంపిక అయినట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు చాణక్యరాజు తెలిపారు. ఈ నెల 1వ తేదీ నుండి 12వ తేదీ వరకు జార్ఖండ్ రాష్ట్రంలో జరిగే జాతీయ యు–17 సబ్ జూనియర్ హాకీ చాంపియన్షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ప్రాతానిద్యం వహిస్తుందని ఆయన తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్, క్రీడాకారిణి తులసి ని అలాగే ఉత్తమ శిక్షణ ఇచ్చిన కోచ్ శ్రావణ్‌కుమార్‌ను అభినందించారు.

ధ్వజ స్థంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

మిడుతూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: మండల పరిధిలోని చెరుకుచెర్ల గ్రామంలో బుధవారం జరిగిన శ్రీజోగులాంబ సమేత శ్రీబాలహేశ్వరస్వామి వార్ల ధ్వజ స్థంబ ప్రతిష్టాపన కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో అశేష భక్తుల మధ్య నిర్వహించారు. నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పాల్గొని నవధాన్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన రూ.50,584 చెక్కును అబ్దిదారుడైన మహమ్మద్ అఖిల్ అందజేశారు. టిడిపి మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ కడియం వెంకటేశ్వర్లు, యూనిట్ ఇన్‌చార్జ్ సర్వోత్తమరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సుధాకర్‌యాదవ్, ఉప్పల్‌దడియా వీరారెడ్డి, నాగరాజు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

నలకదొడ్డిలో పింఛన్ పంపిణి చేస్తున్న టిడిపి నాయకులు

పత్తికొండ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లలను మండల పరిధిలోని నలకదొడ్డి గ్రామంలో టిడిపి నాయకుడు బత్తిన రాజశేఖర్ పంపిణి చేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్, టిడిపి తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోక్‌నాథ్ ఆదేశాల మేరకు నలకదొడ్డి లో అర్హు:లైన వారికి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలకు ఎనలేని సేవలు అంధిస్తున్నదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంధిస్తుండడంపై ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హరివర్ధన్, శ్రీను, నాగరాజు, అధజకారులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 1ని బ్లాక్ డేగా పాటించిన కార్మిక సంఘాలు

నందికొట్కూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం కార్మిక, ఉద్యోగ వర్గాలకు వ్యతిరేకంగా చేపట్టిన నాలుగు కోడ్ అమలును నిరసిస్తూ కార్మిక సంఘాలు ఏప్రిల్ 1ని బ్లాక్ డేగా పాటిస్తూ నిరసన ర్యాలీ చేశారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐటియుసీ, సిఐటియూ ఆధ్వర్యంలో మైనా అధ్యక్షతన బ్లాక్ డే నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు రంగన్న, ఉపాధ్యాక్షులు నారాయణస్వామి, మండల కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతు దేశవ్యాప్తంగా కార్మిక కార్మిక సంఘాల పిలుపు మేరకు బ్లాక్ డే చేస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి పాత 44 కార్మిక చట్టాలను యధావిదిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ఏపి రైతు సంఘం నాయకులు చాపల గోపాల్, చంద్రకాంత్‌రెడ్డి, కృష్ణ, సిద్దలింగప్ప, శ్రీరాములు, రామాంజనేయులు,, గోవర్దన్ పాల్గొన్నారు.

వైభవంగా లయోలా స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

తుగ్గలి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్‌లోని లయోలా ఇంగ్లీష్ మీడియం స్కూల్ వార్షికోత్సవ వేడుకలు అంగరంగా వైభవంగా జరిగాయి. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి రామ వెంకటేశ్వర్లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించినట్లు పాఠశాల కరస్పాండెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతు విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించినప్పుడే పరిపూర్ణ వ్యక్తిత్వం అలవడుతుందని ఆయన తెలిపారు. నాణ్యమైన విద్యను అందిస్తున్న లయోలా స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. గత నెలలో నిర్వహించిన ఒలింపియాడ్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి, పతకాలు సాధించిన విద్యార్థులకు ఎంఈఓ పాఠశాల నిర్వాహాకుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. లయోలాస్కూల్ ఫౌండర్ ఎర్రంగోపాల్‌రెడ్డి, కరస్పాండెంట్లు వై.మేఘనాథ్‌రెడ్డి, వై.విష్ణువర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ వై.నాగదివ్య, ప్రధానోపాధ్యాయులు నాగరాజు. ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

12వ వేతన సవరణ సంఘాన్ని నియమించాలి

నందికొట్కూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉపాధ్యాయ, ఉద్యోగులకు సంభంధించిన 12వ వేతన సవరణ సంఘానికి చైర్మన్‌ను వెంటనే నియమించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి.హృదయరాజు డిమాండ్ చేశారు. బుధవారం స్తానిక ఎంఆర్‌సి భవనంలో నంద్యాల జిల్లా అధ్యక్షుడు బి.మాధవస్వామి అధ్యక్షతన ఏపీటీఎఫ్ ప్రాంతీయ సమావేశం జరిగింది. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను పూర్తిగా విస్మరించిందని, ఏ ఒక్క సమస్యను కూడా పరిష్కారించకుండా ఇచ్చిన హామీలను సైతం నెరవేర్చడంలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 11వ వేతన సవరణ కమిషన్ కాలపరిమితి పూర్తయి 32 నెలలు కావస్తున్న 12వ వేతన సవరణ కమిషన్ చైర్మన్ ను నియమించక పోవడం ధుర్మార్గమైన చర్య అని ఆయన తెలిపారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఏ లను9 ప్రకటించాలని, 11వ పిఆర్సీ బకాయిలను, 2018 నుండి పెండింగ్‌లో ఉన్న డిఏ బకాయిలను, 2022 నుంచి పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్ బిల్లులను తక్షణమే చెల్లించాలన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు ఉద్యమించక ముందే 12వ వేతన సవరణ సంఘానికి చైర్మన్‌ను నియమించాలని, అలాగే 30 వృాతం మధ్యంతర భృతి ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకులు నగిరి శ్రీనువాసులు, కమలాకర్‌రావు, ఎస్.ఇస్మాయిల్, మరియానందం, బి.శ్రీదేవిఇ, సుంకన్న, శ్రీరాములు, రాఘవరెడ్డి, వెంకటరాముడు, స్వామినాథం, మహాబూబ్‌బాష, తులశ్వీర్‌రెడ్డి, అజయ్‌కుమార్, డేవిడ్, రవిశేఖర్, పాల్గొన్నారు.

తాగు నీటి ఇబ్బందుల్లో కాలనీ వాసులు

కోడుమూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: కోడుమూరు పట్టణం 1వ వార్డులోని మాల కాలనీ వాసులకు తాగు నీటి ఇబ్బందులతో తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ప్రతి రోజు మంచి నీటి పథకాల ద్వారా అరకొరగా సరఫరా చేసే నీటి సరఫరాతో ప్రజలకు నీటి ఇబ్బందులు తీవ్రతరం అవుతున్నాయి. ఈ విషయంపై కాలనీ వాసులు అనేక పర్యాయాలు గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకుపోయినా కాలనీ వాసుల ఇబ్బందులపై స్పందించడం లేదని జిల్లా మాల మహానాడు అధ్యక్షులు మునిస్వామి మాల ఆరోపించారు. అంతే గాక ఇక్కడి కాలనీ వాసులకు ఏర్పాటు చేసిన తాత్కాలిక మినీ వాటర్ ట్యాంకు ద్వారా కూడా కాలనీ వాసులకు దప్పిక తీరడం లేదన్నారు. ఈ ట్యాంకుకు అమర్చిన మోటార్ కాలిపోవడం వల్ల కాలనీ వాసులకు నీటి ఎద్దడి తీవ్ర అవుతోందన్నారు. తక్షణమే కాలిపోయిన మోటార్‌కు మరమ్మత్తులు చేయించి నీటిని అందించాలన్నారు. ఇప్పటికైనా మాల కాలనీ వాసులకు తలెత్తిన నీటి ఎద్దడిపై పంచాయతీ అధికారులు స్పందించి తాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం యుద్ధప్రాతిపదికనగా ట్యాంకర్ల ద్వారా మంచి నీటి సరఫరా చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

వృద్దుల జీవనానికి అండగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

నందికొట్కూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: వృద్దుల, వికలాంగుల, వితంతువుల జీవనానికి అండగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని బిజినవేముల గ్రామం లో సర్పంచ్ రవియాదవ్, టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి అర్హులైన లబ్దిదారులకు ఇంటింటికి వెళ్ళి పంచన్లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంగా పని చేస్తుందని, ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని వారు తెలిపారు. టిడిపి నాయకులు మద్దిలేటి, నారాయణ, సురేష్, మహేంద్ర, లక్ష్మీశ్వర్‌గౌడ్, సుబ్బరాయుడు, రమణయ్య పాల్గొన్నారు.

వైకుంఠం జ్యోతి ఘాటు కౌంటర్

ఆలూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: ఎమ్మెల్యే విరుపాక్షి చేస్తున్న ఆరోపణలకు ఆలూరు టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి ఘాటుగా స్పందించారు. ప్రజల కోసం నిరంతరం పని చేస్తుంటే ఓర్వలేక నిరాధార విమర్శలు చేస్తున్నారని ఆమె విమర్శించారు. భాధ్యతలు స్వీకరించిన ఐదు నెలలోనే రూ.280 కోట్ల నిధులతతో రోడ్లు, తాగునీరు, విధ్యుత్, సంక్షేమ కార్యాక్రమాల అభివృద్ధి పనులు ప్రారంభించామని జ్యోతి తెలిపారు. ఈ అభివృద్దిని చూసి భయపడి తనపై బురదజల్లె ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి భయపడి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఆరోపణలు చేస్తున్నారని అంతకంటే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని ఆమె సూచించారు. ప్రజల కోసం మరింత ఉత్సాఐహాంగా పని చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఎమ్మెల్యే విరుపాక్షి అసత్య ఆరోపణలు మానుకొని అభివృద్దికి సహాకరించాలని ఆమె తెలిపారు.

నాటుసారా స్వాధీనం..

మంత్రాలయం, ఏప్రిల్ 01, ప్రభాతవార్త: మంత్రాలయం మండలం మాధవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో అక్రమంగా విక్రయిస్తున్న నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎస ఐ ఇస్మాయిల్ బుధవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు గ్రామానికి చెందిన కోసిగి హనుమంతప్ప అనే వ్యక్తి నాటుసారా విక్రయిస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నామన్నారు. ఈ వ్యక్తి వద్ద నుంచి 5 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. వీరి వెంట సిబ్బంది ఇబ్రాయేలు, నాగార్జునరెడ్డి ఉన్నారు.

ఇంజనీరింగ్ సెట్‌కు విద్యార్థులు ఎంపిక

మంత్రాలయం, ఏప్రిల్ 01, ప్రభాతవార్త; మండలకేంద్రంలోని రచ్చుమర్రి ఏపీ మోడల్ స్కూల్‌లో ఎంపీసీ గ్రూప్‌లో చదువుతున్న కె.భగవంతు, సి.వెంకటేష్‌లు రాష్ట్ర ప్రభుత్వం వారు పేద విద్యార్థుల కోసం ఉచితంగా నిర్వహించే ఇంజనీరింగ్ సెట్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పి.అశోక్‌నాయక్ బుధవారం తెలిపారు. పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకుని పిల్లలను సంసిద్ధం చేయడం వల్ల ఎన్నికైనట్లు తెలిపారు. వీరికి తిరుపతిలోని వెంకటగిరిలో రెసిడెన్షియల్ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఎంపికైన విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

నవోదయకు ఎంపికైన పేదింటి కుసుమం..

కోసిగి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మమైన నవోదయ పాఠశాల కేంద్ర ప్రభుత్వం తమ అదీనంలో నడుపుతూ అత్యున్నతమైన విద్యను అందిస్తోంది.. ఇందుకు సంబందించి దేశ వ్యాప్తంగా ఉన్న నవోదయ పాఠశాలల ప్రవేశాలకు పరీక్షలను నిర్వహించి, ఎవరైతే తమ ప్రతిభను కనపరుచుకుంటారో వారికే పాఠశాలలో సీట్లు వస్తాయి.. ఎంతో కష్టతరమైన ఈ నవోదయం ప్రవేశ పరీక్షకు కోసిగి పేదింటి కుసుమం మేఘన ఎంపికైంది..కోసిగి గ్రామానికి చెందిన వగ్గా చంద్రశేఖర్, పవిత్ర దంపతుల కుమార్తె మేఘన కోసిగిలోని శ్రీ చైతన్య యూపీ పాఠశాలలో 5వతరగతి చదువుతోంది. ఈ బాలికలోని ప్రతిభనుగుర్తించి పాఠశాల యాజమాన్యం నవోదయ ప్రవేశ పరీక్షకు సంబందించి కోచింగ్‌ను ఇవ్వడం జరిగింది.. దీంతో ఇటీవల జరిగిన ప్రవేశ పరీక్షలో ఈ మేఘన ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం లక్ష్మన్న, శ్యాంప్రసాద్‌లు తెలిపారు.. పేదింటిలో ఇలా విరిసిన కుసుమం గ్రామంలో ప్రతి విద్యార్థికి ఆదర్శం కావాలని, నవోదయ పాఠశాలకు ఎంపికైన మేఘనను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు..

సంతోషం.. విషాదం.. విలాపం..

: గుండె సమస్యతో కర్ణాటక బాలుడు మృతి..

కోసిగి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : బతుకు తెరువు కోసం కర్ణాటకలోని బెంగుళూరుకు వెళ్లి తిరిగి తన స్వగ్రామం యాదగిరికి రైలులో వస్తున్న కర్ణాటకకు చెందిన రమేష్(14) అనే బాలుడు ఒక్కసారిగి అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో కోసిగిలోని రైల్వేస్టేషన్‌లో రైలు ఆగడంతో వెంటనే ఆ బాలుడిని కోసిగి ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చారు. అక్కడ బాలుడిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని చెప్పడంతో అక్కడ అంతలోనే విషాదం చోటు చేసుకుంది.. ఇక చేసేది లేక మృతిదేహాన్ని తమ స్వగ్రామానికి తీసుకెళ్లారు.. ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి, మరి ఎక్కడో జీవనం సాగిస్తూ ఇలా చోటుకాని చోటులో మృతి చెందడం విధి చేసే వింతల్లో ఇదొక్కటనేది నగ్నసత్యం..

జాతీయస్థాయి రగ్బీపోటీలకు ఎంపికైన పాలూరి జ్యోతి ప్రియ

పగిడ్యాల, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం నెహ్రూనగర్ జెడ్పీపాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని పాలూరి జ్యోతి ప్రియ జాతీయ రగ్బీపోటీకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాములు పి.పెద్ద నాగన్న, పిడి చందు బుధవారం తెలిపారు. హెచ్‌ఎం మాట్లాడుతూ 2025 డిశంబరు నెల 1,2 తేదీలలో కృష్ణాజిల్లా గన్నవరంలో అండర్ –14 రాష్ట్రస్థాయి విభాగంలో జరిగిన పోటీలలో కర్నూలు జిల్లాకు బంగారు పతకం సాధించడంలో కీలపాత్ర జ్యోతిప్రియ పోషించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రజట్టుకుఎంపిక కావడం జరిగిందన్నారు. ఏప్రిల్ 8,9,10 తేదీలలో ఒరిస్సారాష్ట్ర భువనేశ్వర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపు ప్రాతిద్యం వహించడం జరుగుతుందనీ హెచ్‌ఎం పి.పెద్ద నాగన్న, పిడి చందు తెలిపారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాలూరి జ్యోతిప్రియను అభినందించారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాం..

వెల్దుర్తి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో తమ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చామని వెల్దుర్తి మండలం ఎస్ బోయినపల్లి గ్రామ సర్పంచ్ నర్సింగ్ శివ జ్యోతి, పత్తికొండ నియోజకవర్గం వైకాపా యూత్ ప్రెసిడెంట్ నర్సింగ్ అశోక్ కుమార్ రెడ్డి అన్నారు. గ్రామంలోని ఎస్సీ బీసీ కాలనీలకు ఉన్న త్రాగునీటి పైప్ లైన్లు పాడవగా వాటి స్థానంలో గ్రామ పంచాయతీ నిధులు రూ.14 లక్షలు ఖర్చుతో క్రొత్త పైప్ లైన్లను వేయించి ఆయా కాలనీవాసుల త్రాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించామన్నారు. వీటిని ప్రారంభించేందుకు గ్రామ సర్పంచ్ నర్సింగ్ శివజ్యోతి, అశోక్ కుమార్ రెడ్డితో కలిసి వెళ్లగా ఆయా కాలనీవాసులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామ పెద్దలు, కాలనీవాసులతో కలిసి త్రాగునీటి పథకాన్ని గ్రామ సర్పంచ్ నర్సింగ్ శివజ్యోతి, అశోక్ కుమార్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. అదేవిధంగా హైస్కూల్ వైపు ఉన్న స్మశానానికి సంబంధించి అంత్యక్రియలు పూర్తయ్యాక తిరిగి వెళ్లే ప్రజల కోసం కాళ్ల చేతులు శుభ్రం చేసుకునేందుకు త్రాగునీటి ట్యాంకును సర్పంచ్ నర్సింగ్ శివజ్యోతి ప్రభాకర్ రెడ్డి దంపతులు కీర్తిశేషులు నర్సింగ్ కేశవరెడ్డి, నాగరత్నమ్మల జ్ఞాపకార్థం సొంత నిధులతో ఏర్పాటు చేశారు. దీంతో గ్రామ ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలకు భరోసా.. ఎన్టీఆర్ పింఛన్లు..!



హొళగుంద, ఏప్రిల్ 01, ప్రభాతవార ; ప్రజలకు భరోసా ఎన్టీఆర్ పింఛన్‌లు అని టీడీపీ నాయకులు, ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ పంపాపతి, మాజీ ఎంపీపీ తనయుడు ఎస్.ఎర్రిస్వామి పేర్కొన్నారు. బుధవారం ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు మండలకేంద్రమైన హొళగుందలోని బుడగజంగాలి కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు పింఛన్‌దారుల సంక్షేమానికి కృషి చేస్తున్నాడన్నారు. ప్రతినెలా 1వ తేదీనే పింఛన్లను అందించి భరోసాను అందిస్తున్నాడన్నారు. పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బుడగ జంగాల సంఘం నాయకులు రామంజిని, తెలుగు యువత నాయకులు జె.ఆంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లేబర్ కోడు పై పోరాటం ఆగదు

డోన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : లేబర్ కోడ్స్ అమలు దేశంలో ప్రారంభమైన వాటికి వ్యతిరేకంగా తమ పోరాటం ఆగదని ఎల్‌ఐసి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రఘు నాథ్ రెడ్డి హెచ్చరించారు బుధవారం ఎల్‌ఐసి ఆఫీస్ ముందర ఆందోళన చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక సంఘాల బ్లాక్ డే లో భాగంగా అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం దేశ వ్యాప్త పిలుపుమేరకు జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యులు ఎస్ అక్బర్ బాషా ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేసినట్లు తెలిపారు ఈ నిరసన ఉద్దేశం గురించి మాట్లాడుతూ లేబర్ కోడ్స్ అమలయితే 300 మంది కంటే తక్కువ ఉద్యోగులున్నా కంపెనీలు ప్రభుత్వం అనుమతి లేకుండా లే ఆఫ్ రిట్రిచ్మెంట్ చేయవచ్చని అన్నారు సమ్మెకు 60 రోజులు ముందు నోటీసు తప్పనిసరి కావడం వల్ల నిరసన హక్కు కఠినమవుతుందని అన్నారు చర్చల సమయంలో సమ్మె చేయకూడదని అన్నారు రోజుకు 12 గంటలు పనితో శారీరక మానసిక ఒత్తిడి పెరుగుతుందని అన్నారు ఫిక్స్ టర్మ్ ఉపాధికి ప్రభుత్వ ప్రోత్సాహం వల్ల శాశ్వత ఉద్యోగులు తగ్గి ఉద్యోగ భద్రత దెబ్బతింటుందన్నారు 51 సభ్యత్వం లేని చిన్న యూనిట్లను కార్మిక సమస్యలు ప్రాతినిత్యం చేయడం సాధ్యం కాదులే అన్నారు కార్మిక హక్కులు బలహీనపడతాయని యజమానులకు కొమ్ములు వస్తాయని పేర్కొన్నారు లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా పోరాడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సుధాకర్ వారి జాతమ్మ అమీన పర్వీన్ శ్రీకృష్ణ వసు ప్రద రత్న కిషోర్ రాజు కుమార్ సాదిక్ హనుమాన్ పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ క్షమాపణ చెప్పాలి

డోన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : బ్రాహ్మణుల కారణంగా సమాజంలో అంటరానితనం పెరిగిందని కొన్ని వర్గాల వారిని తొక్కేసారని కొందరు స్వార్థ రాజకీయ నాయకులు రాజకీయం చేస్తూ బ్రాహ్మణులను కించపరిచే విధంగా మాట్లాడడం మంచి పద్ధతి కాదని బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శంకర్ శర్మ ఉపాధ్యక్షులు కల్లే శేషావలి శర్మ లు విమర్శించారు బుధవారం స్థానిక శివాలయం దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సమాజంలో దళిత వివక్షకు అగ్రవర్ణాల కారణమంటూ ముఖ్యంగా బ్రాహ్మణుల ప్రస్తావన చేస్తూ రామాయణ మహాభారతంలోని అసలైన పరమార్థం చెప్పకపోగా ప్రస్తుత కాలానికి వాటిలోని పాత్రలకు గుళ్ళల్లో పూజారులుగా బ్రాహ్మణులు కాదు దళితులకు అర్హతని చెప్పడం ఎంతవరకు సమంజసమని అన్నారు అగ్రవర్ణం బ్రాహ్మణులకు సంబంధం లేని విషయాల్లో లాగి కించపరిచేలా మాట్లాడడం క్షమాపణ చెప్పడం పరిపాటి అయిపోయిందని అనుకొని చేతులు దులుపుకోవడం సరైన పద్ధతి కాదన్నారు గతంలో ఎన్నడు మాట్లాడిన మందకృష్ణ మాదిగ అగ్రవర్ణాల్లో కేవలం బ్రాహ్మణ గురించి మాత్రమే ప్రస్తావన చేయడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడుపుతున్న ప్రముఖ రాజకీయ పార్టీ నాయకులు మంత్రులు మరియు ప్రతిపక్ష నాయకుల అండదండలు చూసుకుని అగ్రవర్ణం బ్రాహ్మణులను కించి పరిచయం మాట్లాడడం ఈ విషయంపై రాజకీయ నాయకులు మంత్రులు ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం బాధాకరమని అన్నారు ఇదే పరిస్థితి బ్రాహ్మణుల కాకుండా ఇతర రాజకీయ నాయకులు జరిగితే ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందిస్తారు అయితే బ్రాహ్మలు అంటే అంత చిన్న చూపా విమర్శించిన ఏం చేసినా వారు ఏమి చేసుకోలేరనే కదా ఇలా మాట్లాడడం ఎంతవరకు సమంజసమని వాపోయారు బ్రాహ్మణ అర్చక పురోహితులపై మందా కృష్ణ మాదిగ చేసిన వ్యాఖ్యలు అందిస్తూ బ్రాహ్మణ వర్గానికి క్షమాపణ చెప్పాలని వారు చేసిన వ్యాఖ్యలు ఉప సంహరించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపైన స్పందించి ఇటువంటివి పునరావృతం కాకుండా బ్రాహ్మణులను కించపరచకుండా చట్టసభల్లో చట్టం చేసి తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నీడిగంటి సుబ్రహ్మణ్యం శర్మ ప్రధాన కార్యదర్శి శ్రీ ధరూరు శ్రీనివాస శర్మ కన్వీనర్ శ్రీ కల్లే గంగాధర్ శాస్త్రి శ్రీ శాంతి సి ఆర్ రవి వి కె రామారావు పాల్గొన్నారు.

పగిడ్యాల మండలంలో 91.62శాతం ఫించన్ పంపిణీ

పగిడ్యాల, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : పగిడ్యాల మండలంలో 91.65 శాతం ఫించన్ పంపిణీ చేసినట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ తెలిపారు. బుధవారం గ్రామ సచివాలయాలలో ఫించన్ కార్యక్రమాన్ని ఎంపిడిఓ పరిశీలించారు. ముచ్చుమర్రిలో ఫించన్ పంపిణీ చేశారు. ఉదయం 7గంటల నుండి పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఓలు, సచివాలయ సిబ్బంది, ఫించన్ పంపిణీ చేయడం ప్రారంభించడం జరిగిందనీ తెలిపారు. పగిడ్యాల మండలం నెహ్రూనగర్ గ్రామ సచివాలయం –1, గ్రామ సచివాలయం –2, పాత ముచ్చుమర్రి గ్రామ సచివాలయం, కొత్త ముచ్చుమర్రిగ్రామ సచివాలయం, పగిడ్యాల గ్రామ సచివాలయం –1, గ్రామ సచివాలయం –2, గ్రామ సచివాలయం –3, ప్రాతకోట గ్రామ సచివాలయం –1, గ్రామ సచివాలయం 2, గ్రామ సచివాలయం 3, పరిధిలోని గ్రామాలలోని 4751 మంది వృద్దులు, వితంతువులు, వికలాంగులు, గీతకార్మికులు ఫించన్ దారులుండగా 4353 మందికి పంపిణీ చేయడంజరిగిందనీ, మండలంలో 91.65శాతం పంపిణీ చేశామనీ, మిగతా ఫించన్‌దారులు అందుబాట్లో లేనందున పంపిణీ మిగిలివుందనీ 100శాతం పంపిణీ చేస్తామనీ ఎంపిడిఓ సుమిత్రమ్మ తెలిపారు.

జ్యోతిరావు పూలే విగ్రహం ప్రతిష్టించాలి

కర్నూలు అర్బన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : యలసీమ విశ్వవిద్యాలయం లో జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్ కోరారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెలలో జ్యోతిరావు పూలే జయంతి ఉన్నందున ఆలోపు రాయలసీమ యూనివర్సిటీలో జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈవిషయం యూనివర్సిటీ ఉపకులపతి దృష్టికి తీసుకు వెళ్లిన ఇప్పటివరకు స్పందించలేదన్నారు. అదేవిధంగా కర్నూల్ నగరపాలక సంస్థ కమిషనర్ బిసి అయినప్పటికీ కింద స్థాయి ఉద్యోగులను వేధించడంతో పాటు అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపణలు వస్తున్నాయని ఆ అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లా మంత్రి టీజీ భరత్ కమిషనర్ అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని ఆయనకు టీజీ భరత్ అండదండలు ఉన్నాయన్న ప్రచారం కూడా ఎక్కువగా జరుగుతుందని అటువంటి వాటిపై స్పందించి మంత్రి టీజీ భరత్ నగరపాలక సంస్థ కమిషనర్ పై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

కార్మిక రంగ చట్టాలను కాపాడాలని వామ పక్షాల నిరసన

కోడుమూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : కార్మిక రంగ చట్టాలను కాపాడాలని కోరుతూ బుధవారం స్థానిక కోట్ల సర్కిల్‌దగ్గర వామపక్షాల అనుబందసంస్థలైన ఎఐటియుసి, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్మిక సంఘాల ప్రతినిధులు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం నిరసన కార్యక్రమాన్ని నుద్దేశించి వామపక్షాల నాయకులు హమాలి రాజు, గఫూర్లు మాట్లాడుతూ 4 లేబర్ కోడ్ల అమలు పేరుతో కార్మిక రంగ చట్టాలను కాలరాచే పనికి పూనుకుంటున్నాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడి లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వ హయంలోనే కార్మిక చట్టాలకు భద్రత కొరవడిందన్నారు. వామపక్షాల నాయకులు ఎం.రాముడు, వీరన్న, మధు, విశ్వనాథ్, సులోచన, చేనేత కార్మిక నాయకులు మాధవస్వామి, జిల్లా సమితి నాయకులు బి.క్రిష్ణ పాల్గొన్నారు.

హృదయ పరివర్తన దేవునికి చాలా ఇష్టం

ఆదోనిలీగల్, ఏప్రిల్ 01, ప్రభాతవార్త; ప్రతి మనిషి హృదయ పరివర్తన కలిగి జీవించినప్పుడే దేవునికి దగ్గర వుతామని కర్నూలు కతోలిక పీఠాధిపతి(బిషప్) ఘన గోరంట్ల డాక్టర్ జ్యాన్నేష్ అన్నారు. ఉపవాస ప్రార్థనల్లో భాగంగా బుధవారం పట్టణంలోని మండిగిరి బాలయేసు కతోలిక చర్చిలో పాల్గొన్నారు. విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ డీన్ జి.ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సభలో పీఠాధిపతి మాట్లాడారు. మానవులమైన మనం పాపాలు చేయడం సహజమని, ఆ తర్వాత వాటిని పూర్తిగా వదిలి దేవుని క్షమాపణ అడగాలన్నారు. గుడ్ ఫ్రైడే దినాల్లో ఏకాంత ప్రార్థన, ఉపవాసంతో జీవించాలన్నారు. ప్రపంచ మానవాళి పాపవిముక్తి కోసం క్రీస్తుప్రభు చేయని నేరానికి బలియాగం చెందాడన్నారు. దేవుని ప్రేమ లేనిదే మానవ మనుగడ అసాధ్యమన్నారు. ఆధ్యాత్మిక శక్తి కలిగిన జీవితం జీవించాలన్నారు. నీవలె నీ పొరుగు వానిని ప్రేమించాలన్నారు. దేవుడు సర్వసృష్టి కర్త అన్న విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. గురువలు, కన్యస్త్రీలు, క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

4న రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

దేవనకొండ, ఏప్రిల్ 01, ప్రభాతవార్త; మండలంలోని బంటుపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి తిరునాళ సందర్భంగా ఈనెల 4వ తేదీన రాష్ట్రసా ్థయి బండలాగుడు (రాతిదూలం) పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు, ఆర్గనైజర్లు నాగేశ్వరావు, రాఘవేంద్రగౌడ్, వీరేష్‌గౌడ్, లింగమూర్తిగౌడ్ బుధవారం తెలిపారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి రూ.30 వేలు, రెండో బహుమతి రూ.20 వేలు, మూడో బహుమతి రూ.10 వేలు, నలుగో బహుమతి రూ.6 వేలు, ఐదో బహుమతి రూ.4 వేలు అందిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9652252362, 6302304356, 9347339812 నంబర్‌లను సంప్రదించాలన్నారు.

ఆత్మకూరు స్టేడియం రాష్ట్రానికే ఆదర్శం



ఆత్మకూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : బుధవారం పట్టణంలో ని క్రీడలకు పుట్టినిల్లు అని ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ కోశాధికారి పఠాన్.నాగూర్ ఖాన్ తెలిపారు. కె.వి.కె స్టేడియంలో రాష్ట్రస్థాయిలో గెలిచి మెడల్స్ సాధించిన క్రీడాకారుల అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు అభినందించారు. మాట్లాడుతూ శ్రీశైలం ఎమ్మెల్యే.బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో క్రీడాకారులకు అన్ని వసతుల ఏర్పాటు స్టేడియం లో జరిగే క్రీడాకారులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బాక్సింగ్ లో బ్రౌంజ్ మెడల్ సాధించిన వారికి మరియు బాక్సింగ్ లో గెలుపొందిన వారికి మెడల్స్ మరియు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. స్కైక్లింగ్ నేర్చుకొనే బాలికలకు ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా సొంత నిధులతో స్కైక్లింగ్ డ్రెస్ కొనిచ్చారు. మే నెల 1 వ తేదీ నుంచి జూన్ 1 వ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరాలునిర్వహిస్తున్నామనివిద్యార్థులు, యువత వాలీబాల్, ఖోఖో, బాక్సింగ్, కబడ్డీ, తైక్వాండో, ఫుడ్ బాల్, బాల్ బ్యాట్మింటన్, అథ్లెట్స్, లో సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల విద్యాధికారి అయ్యుబ్, డిప్యూటీ తహశీల్దార్ పెద్దన్న, అడ్వకేట్ నూర్ అహ్మద్, టీడీపీ జిల్లా అధికారప్రతినిధి అల్లిహుస్సైన్, స్టేడియం శిక్షకులు మహబూబ్, ఉపేంద్ర, సతీష్, సాయి, ఖాజా హుస్సేన్ క్రీడాకారులు పాల్గొన్నారు

ఇంటి వద్దకే ఎన్టీఆర్ బరోసా పింఛన్-జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

గోనెగండ్ల, ఏప్రిల్, 1, ప్రభాతవార్త : జిల్లాలోని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రతి నెల 1వ తేదిననే ఇంటి దగ్గరకు ఎన్టీఆర్ బరోసా పింఛన్ అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి తెలిపారు. బుధవారం గోనెగండ్ల మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో జిల్లా కలెక్టర్ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో అయ్యమ్మకు వృద్ధాప్య పింఛన్, నాగలక్ష్మి, రంగమ్మలకు వితంతు పింఛన్, బోయ చిన్న సోమన్న, నిత్య, రహేలమ్మలకు దివ్యాంగుల పింఛన్‌ను అందజేశారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని వారిని అడిగి తెలుసు కున్నారు. గ్రామస్థులతో మాట్లాడుతూ అర్హులందరికి పింఛన్‌లను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ప్రతి రైతు ఒక పాడి అవును పెంచుకోవాలని కోరారు. అలాగే తమ పంట పొలాలలో సాగు చేసిన పంటలనే ప్రతి సారి సాగు చేయరాదని పంట మార్పిడి చేసుకుంటే మంచి దిగుబడి వస్తుందని

రైతులకు సూచించారు. హెచ్ కైరవాడి నుంచి పెద్దనేలటూరు ఆర్‌అండ్‌బీ రహదారి గుంతలు పడి ఉండటంను కలెక్టర్ దృష్టికి తీసుకుపోగా రోడ్డు మర్మత్తు చేయాలని అందకు సంబందించిన నిధులను విడుదల చేస్తామని అధికారులకు సూచించారు. అలాగే కులుమాల గ్రామంలో సీసీ రోడ్డు వేశారా అని సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో దివ్యాంగుల పింఛన్‌లు ఎన్ని ఉన్నాయి. ఇంకా ఎంతమంది అర్హులుగా ఉండి పింఛన్ రావడం లేదో వాటిపై సర్వే చేసి నివేధక ఇవ్వాలని మండల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వృద్దాప్య, వితంతు పింఛన్‌లకు అర్హులైన వారి ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రామాలలో పారిశుద్య పనులు సక్రమంగా లేవని కలెక్టర్ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 2లక్షల 32 వేల 692 మందికి పలు రకాల పింఛన్‌లను అందజేస్తున్నామని అందుకు గాను ప్రతి నెల రూ.104.18కోట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం జిల్లా అధికారులు పాటు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి, గోనెగండ్ల తహశీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో మణిమంజరి, టీడీపీ నాయకులు సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, రాజేష్, పెద్దయ్య, నాయకులు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

కుంభోత్సవ ఏర్పాట్లపై.. సన్నాహక సమావేశం.

శ్రీశైలం ప్రాజెక్ట్ ఏప్రిల్1, ప్రభాతవార్త : ఏప్రిల్ 7వ తేదీన శ్రీ భ్రమరాంబాదేవి అమ్మ వారికి కుంభోత్సవం జరుగనున్నది. సాత్వి కబలిగా గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, నిమ్మకాయలు, అన్నరాసిని సమర్పించేందుకు ఈ వార్షిక కుంభోత్సవం జరిపించబడుతోంది. ఈ సందర్భముగా కుంభోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై బుధవారం నాడు దేవస్థానం పరిపాలన సమావేశ భవనంలో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు అధ్యక్షతన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. దేవస్థానం వైదిక సిబ్బంది, శాఖాధిపతులు, అన్ని విభాగాల పర్యవేక్షకులతో పాటు స్థానిక తహశీల్దార్ కె.వి. శ్రీనివాసులు, స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గంగనాథ్ బాబు, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ బి.వి. సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా

కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ ముఖ్యంగా కుంభోత్సవంలో ఆయా కైంకర్యాలన్నింటినీ పరిపూర్ణంగా జరిపించాలని వైదిక సిబ్బందికి సూచించారు. కుంభోత్సవం రోజు సాయం కాలం అమ్మవారి దర్శనాల సమయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, ఈ సమయాన క్యూ లైన్లలో తొక్కిసలాట లేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని దేవస్థాన భద్రతా విభాగపు పర్యవేక్షకులను ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. ఏప్రియల్ 8వ తేదీన ఉదయం గం.7.30ల నుంచి దర్శనాలు, ఆర్జితసేవలు మొదలయ్యేలాగున చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను ఆదేశించారు. దేవస్థాన అధికారులకు, సిబ్బందికి కూడా గస్తీకి సంబంధించి ప్రత్యేక విధులను కేటాయించవలసినదిగా పరిపాలనా విభాగాన్ని ఆదేశించారు. ఈ సందర్భంగా శ్రీశైలం ప్రాజెక్ట్‌లో కుంభోత్సవం ముందు రోజు మరియు కుంభోత్సవం రోజు మద్యం అమ్మకాలను నిలిపివేసేందుకు తగు ఉత్తర్వులు ఇవ్వవలసినదిగా జిల్లా కలెక్టర్ వారికి విన్నవించాలని కూడా సమావేశంలో నిర్ణయించడం జరిగింది.

వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

ప్యాపిలి ఏప్రిల్ 1ప్రభాతవార్త: మండలంలోని ఊటకొండ గ్రామంలో బుధవారం వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి ఆధ్యాత్మికత, సమానత్వం, మానవ విలువలను సమాజానికి పరిచయం చేసిన మహనీయులని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ప్రకటించారు. రామాయణం రచన ద్వారా వాల్మీకి ప్రపంచానికి మహర్షిగా నిలిచారని కొనియాడారు. వాల్మీకి ఆచరించిన ధర్మ మార్గాన్ని యువత అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 1,ప్రభాతవార్త: ఎమ్మిగనూరు పట్టణంలోని 25వ వార్డు ఎస్.ఎం.టి కాలనీలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బి.వీ. జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు చెందిన లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేదలు, బలహీన వర్గాల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యమన్నారు. ముఖ్యంగా చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకం ద్వారా ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ పథకం వల్ల చేనేత కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ మిన్నప్ప, పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి మరియు సిబ్బంది, పట్టణ మరియు వార్డు కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టుబడిన వాహనాల వేలం ముగింపు

ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్

: కర్నూలు హాస్పటల్ ఏప్రిల్ 1 ప్రభాతవార్త ఈరోజు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ ఎక్సైజ్ నేరములలో పట్టుబడిన వాహనముల వేలముల ప్రక్రియ ముగిసినది. దీనికి సుమారు 50 మంది పోటీదారులు పాల్గొనడం జరిగినది. 57 వాహనములకు గాను 53 వాహనములు పోటీదారులు దక్కించుకోవడం జరిగినది. మొత్తం విలువ 6 లక్షల 73 వేలకు గాను 8 లక్షల 75 వేల రూపాయలు బిడ్డు ద్వారా రావడం జరిగినది వీటికి జీఎస్టీ ..1,57,500 వసూలు చేయడం జరిగినది. ఈ ప్రక్రియ మొత్తం 30 పెరుగుదల రావడం జరిగినది. మొత్తం అమోంటు 10 లక్షల 32,500 జీఎస్టీ తో కలుపుకొని వసూలు చేయడం జరిగినది ఈ మొత్తము చలానా కట్టి గవర్నమెంట్ అకౌంట్ లో జమ చేయడం జరుగుతుంది.

ఏరాసు ప్రతాపరెడ్డి కి భవిషత్తులో కేంద్ర స్థాయి ఉన్నత పదవి

వెలుగోడు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: టిడిపి సీనియర్ నాయకుడు మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి కి భవిషత్తులో కేంద్రస్థాయి ఉన్నత పదవి ఇవ్వడం జరుగుతుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శిఏపి మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు ఏరాసు ప్రతాపరెడ్డి

తెలిపారు. బుధవారం ఉండవల్లి లోని నారా లోకేష్ నివాసంలో ఏరాసు ప్రతాపరెడ్డి, విఆర్‌కే , ఆర్.ఆర్. సంస్థ అధినేత రాఘవరెడ్డి దాదాపు రెండు గంటల పాటు సమావేశం అయ్యారు. భవిషత్తులో రాష్ట్రంలో పెరుగుతున్న శాసనసభ, లోక్‌సభ స్థానలపై సుధ్ఘర్ఘంగా చర్చించామన్నారు. భవిషత్తులో ఏరాసు ఉన్నతస్థాయి పదవి ఇవ్వడానికి పార్టీ అదినేత ఆలోచిస్తున్నారని తెలిపారు. కర్నూలు జిల్లాలో పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన కార్యక్రమాల తదితరత అంశాలపైన చర్చించారు.

ప్రత్యేక అవసరాల పిల్లలు, అంగన్వాడీలు, పాఠశాలలపై ప్రత్యేక దృష్టి

- జిల్లా కలెక్టర్ జి రాజకుమారి

నంద్యాల, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధిః జిల్లాలో ప్రభుత్వ విద్య, పోషణసేవల నాణ్యతను మెరుగుపరచడమే లక్ష్యంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి సంబంధిత అధికారులను అదేశించారు. బుధవారం పాణ్యం మండలంలో విస్తృతంగా పర్యటిస్తు పలు కేంద్రాలను అకస్మికంగా పరిశీలించారు. ఈసందర్భంగా సేవల అమలుతీరును సమీక్షిస్తున్న సంబంధిత అధికారులకు కీలక సూచనలు జారీచేశారు. మొదటగా సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక అవసరాల పిల్లల శిక్షణ కేంద్రం (భవిత సెంటర్)ను పరిశీలించిన కలెక్టర్, కేంద్రం పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం, పిల్లల హాజరుశాతం తక్కువగా ఉండడం, సరైన వసతులు లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లలకు అనుకూలమైన



వాతావరణం కల్పించడం, హాజరుశాతం పెంచడం, అవసరమైన అన్ని సౌకర్యాలు తక్షణం కల్పించాల్సిందిగా అదేశించారు. అలాగే ఐఈ రిసోర్స్ పర్సన్‌ల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని గట్టిగా అదేశించారు. అనంతరం మండలంలోని అంగన్వాడీ కేంద్రాలు (4,5)ను పరిశీలించిన కలెక్టర్ పిల్లల హాజరునమోదు విధానాన్ని సమీక్షించి హాజరుశాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వంటగదిలోని ఆహారపదార్థాల నాణ్యతను పరిశీలించి ప్రభుత్వం నిర్దేశించిన మెనును ఖచ్చితంగా అమలుచేయాలన్నారు. తదుపరి పాణ్యం మండలంలోని ఎంపీయూపీఎస్ ఉర్దూ పాఠశాలను పరిశీలించిన కలెక్టర మధ్యాహ్న భోజన పథక అమలుపై సమగ్రంగా ఆరాతీశారు. సన్నబియ్యం సరఫరా జరుగుతుందా అనే అంశాన్ని అధికారులను అడిగి తెలుసుకుంటూ విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు. పిల్లల విద్య, ఆరోగ్యం, పోషణ అంశాల్లో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు కావడం ద్వారా ప్రజలకు పూర్తిస్థాయి లాభాలు అందేలా అధికారులు కట్టుబడి పనిచేయాలని సూచించారు. సంబంధిత విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేస్తు సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ అదేశించారు.

తర్తూరు జాతరకు పటిష్ట పోలీసు బందోబస్తు - సిఐ

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 1, ప్రభాతవార్త రాయల సీమలోనే ప్రసిద్ది చెందిన తర్తూరు శ్రీ రంగనాధుని జాతరకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రమణ్యం తెలిపారు. గురువారం ఆయన జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ శుక్రవారం నుంచి జాతర వారం రోజుల వరకు పోలీసుల ఆధీనంలో ఉంటుందన్నారు. ఇద్దరు సిఐలు, నలుగురు ఎస్ఐలు, పలువురు హెడ్ కానిస్టేబుల్లు, 100 మంది పోలీసులు, స్పెషల్ పార్టీ బృందాలు బందోబస్తుగా ఉంటాయన్నారు. తమ సిబ్బంది ఎక్కడి వారు అక్కడ అనుక్షణం డేగ కన్ను వేసి ఉంటారన్నారు. ముఖ్యంగా చైన్ స్నాచర్స్, పిట్

ప్యాకర్ల ఆటకటించేందుకు క్రైం పార్టీ పోలీసులు ఇటు జాతరలోనే కాక గ్రామంలో కూడా మఫ్టీలో తిరుగుతూ ఉంటారన్నారు. ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా, భక్తులకు ఇబ్బందులు కల్గించేలా వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జాతరకు వచ్చే భక్తులు బంగారు నగలను తక్కువగా ధరించి రావాలని సిఐ కోరారు.

వాహనాల పార్కింగ్: వాహనాల్లో వచ్చే భక్తుల కోసం రెండు ప్రాంతాల్లో పార్కింగ్ సౌకర్యాన్ని కల్పించినట్లు సిఐ తెలిపారు. గ్రామ సమీపంలో కారు పార్కింగ్, మోటర్ సైకిల్‌లు, ఇతర వాహనాలను వేర్వేరు ప్రాంతాల్లో వెహికిల్ పార్కింగ్ సౌకర్యాన్ని కల్పించనున్నట్లు తెలిపారు. జాతరలోకి ఎట్టి పరిస్థితుల్లో వాహనాలను అనుమతించేది లేదని తెలిపారు. ఎలాంటి ట్రాఫిక్ జామ్ కాకుండా తగిచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మల్లికార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

కురువ సత్రం ప్రతిష్టను కాపాడుతాం

: సభలు సమావేశాలపై కోర్టు స్టే

: టెంపుల్ యాక్ట్ మేరకు కార్యక్రమాలు

: శ్రీశైలం కురువ నిత్య అన్నదాన సత్రం వివాదం

కర్నూలు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : శ్రీశైలం పుణ్యక్షేత్రంలోని కురువ సామాజిక వర్గానికి చెందిన నిత్యాన్నదాన సత్రం ప్రతిష్టకు భంగం కలగకుండా కాపాడుతామని కురువ సామాజిక వర్గ పెద్దలు పేర్కొన్నారు. ఈ మేరకు కొందరు ఇబ్బందులు కలిగించాలని చూస్తుండడంతో.. కోర్టును ఆశ్రయించామని... ఆ మేరకు కోర్టు స్టే విధించిందని వారు వివరించారు. దీంతో తమ సత్రం పరిధిలో టెంపుల్ యాక్ట్ మేరకు మాత్రమే కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రస్తుతం నంద్యాల జిల్లా శ్రీశైలంలో శ్రీ శ్రీ శ్రీ అఖిలభారత కురు వంశ నిత్యాన్నదాన సత్రం విషయంలో నెలకొన్న వివాదం పై సత్రం అధ్యక్షులు ఎం కే రంగస్వామి మాట్లాడుతూ సత్రంలో ఏలాంటి సభలు సమావేశాలు జరపరాదని ఆత్మకూరు కోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. తాము కోర్టుకు నివేదించిన వివాదాల విషయాలను పరిశీలించిన కోర్టు మీటింగ్ జరపరాదని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. టెంపుల్ యాక్ట్ అమలులో ఉన్న నిబంధనలకు విరుద్ధంగా అక్కడ మీటింగ్ జరపరాదని కమిటీ సభ్యులు కోర్టుకు విన్నవించారు. సమావేశం జరపడానికి ఏవ్వరు కమిటీ సభ్యులను రాతపూర్వకంగా కోరలేదన్నారు. ఇది సత్రంకు కమిటీ సభ్యులకు ఇబ్బంది కరంగా ఉందనే ఉద్దేశంతో కోర్టు ను ఆశ్రయించడం జరిగిందన్నారు. ఎంతో ప్రతిష్ట కలిగిన కురువ సామాజిక వర్గానికి ఉన్న గుర్తింపు విషయంలో అప్రతిష్ట కలిగే విధంగా కొందరు పనులు చేస్తున్నారని కులస్థులు ఆరోపించారు. ముఖ్యంగా ముప్పై ఐదు లక్షల జనాభా ఉన్న కురువ కులస్థులకు సంబంధించిన సమావేశాన్ని భారీ స్థాయిలో నిర్వహించాల్సి ఉంది. అయితే రెండు వందల

మందితో సమావేశం నిర్వహించాలనుకోవడం . సదరు సమావేశంలో కొన్ని కీలక నిర్ణయాలను తీసుకొని మొత్తం సామాజిక వర్గంపై బలవంతంగా నిర్ణయాలను రుద్దాలనుకుంటున్నట్టు తెలుస్తోందన్నారు. ఇందులో సత్రంకు ఇబ్బందులు తెచ్చి పెట్టే ధోరణితో కొంతమంది ప్రవర్తన ఉండటం వల్ల తాము వాటిని అడ్డుకుంటూ ప్రతి విషయం కురువ సామాజిక వర్గంలోని మంచి చేసే ఆలోచనలో కమిటీ సభ్యులు ఉన్నాం. కొంతమంది పెద్దనాయకులను అడ్డుపెట్టుకొని కింద వారు మాట్లాడుతున్న తీరుపైనే కోర్టును ఆశ్రయించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశానికి కమిటీ సభ్యులు కే. వేంకటేశ్వర్లు, కె.సి. నాగన్న, మహేష్, ప్రసాద్, తిరుపాలు, మద్దిలేటి పాల్గొన్నారు.

గాజులదిన్నె ప్రాజెక్టు కట్ట మర్మత్తు,క్రస్ట్‌గేట్ పనులు పై కలెక్టర్ ఆరా

గోనెగండ్ల, ఏప్రిల్, 1, ప్రభాతవార్త గాజులదిన్నె ప్రాజెక్టు కట్ట మర్మత్తు పనులు, క్రస్ట్ గేట్ల మర్మత్తు పనులను ఎప్పుడు పూర్తి చేస్తారని జిల్లా కలెక్టర్ ఏ.సిరి జీడీపీ అధికారులతో ఆరా తీశారు. బుధవారం మండల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్టు క్రాస్ట్‌గేట్ల ను, కట్ట ఎత్తును కలెక్టర్ పరిశీలించారు. హింద్రీనీవా నుంచి నీరు విడుదల అవుతుందా లేదా అని అధికారులను ప్రశ్నించారు. ప్రాజెక్టు కట్ట ఎత్తు ఎంత పెంచారు. పనులలో ఎంత పురోగతి ఉన్నది అని అడిగారు. ఇందుకు ఇప్పటి వరకు రూ.5కోట్లు పనులు జరిగాయిని ఇంకా రూ.30కోట్లు పనులు మిగిలి ఉన్నాయని జీడీపీ అధికారులు తెలిపారు. ఆరు క్రాస్ట్‌గేట్లలో నాలుగు

క్రస్ట్‌గేట్లు పూర్తి కాగా 2,3 నెంబరు గేట్లకు మర్మత్తులు చేయాల్సి ఉందని వివరించారు. త్వరలో కాంట్రాక్టర్‌తో మిగిలిన పనులు పూర్తి చేయిస్తామని, హంద్రీనీవా నీరు గత 10 రోజుల నుంచి నిలిచిపోయాయని దాదాపు 3టీఎంసీల వరకు హంద్రీనీవా నీరు జీడీపీని చేరి ఉంటుందని జీడీపీ అదికారులు తెలిపారు. ఈ రబీసీజన్ జీడీపీ కింద 13000 ఎకరాలు సాగు చేశారని వారికి పూర్తి స్థాయిలో సాగునీరు అందించినట్లు అదికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో మణిమంజరి, జీడీపీ ఏఈ మహమ్మద్ ఆలీ, ఉగ్రనరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం -ఎమ్మెల్యే కేఈ

తుగ్గలి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యామ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముక్కెళ్ల గ్రామంలో రూ.47 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పించన్లను పంపిణి చేశారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామ సర్పంచ్ సుజాత, సర్పంచ్ గౌరవ సలహాదారుడు రామచంద్రుడు, మాజీ ఎంపిటీసి మునెప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ బాలన్న మరియు పార్టీ కార్యకర్తలు బాణా సంచా కాలుస్తూ పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గత పాలకుల

నిర్లక్ష్యం వలన ఆగిపోయిన అభివృద్ధి పనులను తాము పూర్తి చేస్తున్నామని, గ్రామాల అభివృద్దే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. పేదల ముఖాల్లో చిరునవ్వు చూడటమే సి.ఎం. చంద్రబాబునాయుడు ఆశయమని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి పనుల అనంతరం ఎమ్మెల్యే ఎమ్మెల్యే స్తానిక వస్తానయ్యస్వామి దర్గాను సంధర్శించి స్వామివారికి మొక్కులు తీర్చుకొని నియోజకవర్గంలోని ప్రజలందరు సుఖసంతోసాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రందాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకటరాముడు, గిరిజన సలహా మండలి సభ్యుడు వెంకటపతి, మారెళ్ళ సొసైటి చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు, ఉపాధ్యాక్షుడు సంఘాల కృష్ణ, మాజీ ఎంపిపి కొమ్ము వెంకటేష్, ఎద్దులదొడ్డి శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్. చంద్ర, నునసరాళ్ల సాగునీటి సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు, స్తానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రూ.9,72,809ల సిఎం రిలీఫ్ చెక్కులు పంపిణి

-ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

పాములపాడు, ఏప్రిల్ 1, ప్రభాతవార్తః మండలంలోని ఇస్కాల, ఎర్రగుడూరు, మద్దూరు గ్రామాలకు చెందిన లబ్దిదారులకు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య రూ.9,72,809ల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణి చేశారు. ఇస్కాల గ్రామానికి చెందిన ఏర్వ శ్రీనివాసరెడ్డి కుటుంబానికి రూ.23,200లు ఏ సరస్వతి కుటుంబానికి రూ.50 వేలు, మంగళి విజయ్‌కుమార్ కుటుంబానికి రూ.35 వేలు, మహాలక్ష్మీ కుటుంబానికి రూ.35 వేలు, ఎర్రగుడూరు గ్రామానికి రిసికేస్ కుటుంబానికి రూ.7,07,389లు, మద్దూరు గ్రామానికి చెందిన సుదర్శన్‌రావు కుటుంబానికి రూ.1,22,220ల చెక్కులు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు తిమ్మారెడ్డి, హరినాథ్‌రెడ్డి, సొసైటి చైర్మన్ గోవిందు, వెంకటేశ్వర్‌రెడ్డి, పూసల కృష్ణయ్య, శివశంకర్ స్వామి, మేకల భాస్కర్, రాజశేఖర్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణలో అలసత్వం వద్దు

- కఠిన చర్యలు తప్పవుడీఎంహెచ్ఓ డాక్టర్ కామేశ్వరప్రసాద్

కర్నూలు, హాస్పిటల్ ఏప్రిల్ 1 ప్రభాతవార్త కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కామేశ్వరప్రసాద్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి వరకు నిర్వహించిన పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ కామేశ్వరప్రసాద్ మాట్లాడుతూ విధి నిర్వహణలో, నివేదికల సమర్పణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో వివక్ష లేకుండా హెచ్ఐవీ పరీక్షలు, కౌన్సెలింగ్, మందుల పంపిణీ, వైరల్ లోడ్ పరీక్షలు సమయానికి నిర్వహించాలని ఆదేశించారు. రోజువారీ నివేదికలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఏఆర్‌టీ కేంద్రాల్లో గర్భిణీలు మరియు హై రిస్క్ వ్యక్తులను ఫోన్ ద్వారా ఫాలోఅప్ చేసి మందులు క్రమం తప్పకుండా తీసుకునేలా చూడాలని సూచించారు. జిల్లాలో హెచ్ఐవీ నిర్ధారణకు 95 పరీక్షలు నిర్వహించడం, పాజిటివ్ కేసుల్లో 95 మందిని ఏఆర్‌టీ చికిత్సకు అనుసంధానం చేయడం, అలాగే 99 మందికి వైరల్ లోడ్ పరీక్షలు సమయానికి పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో వైద్య అధికారులు, ప్రోగ్రామ్ మేనేజర్లు, కౌన్సెలర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేతన్న జీవితాల్లో సరికొత్త వెలుగులు

మిడుతూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం నేతన్నల జీవితాలలో వెలుగులు నింపేందుకు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉచిత విద్యుత్ పథకం చేపట్టిందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మిడుతూరులో చేనేత కార్మికుల ఇంటింటికి వెళ్ళి చేనేత మగ్గాలను పరిశీలించి ప్రభుత్వం ఇచ్చే ఉచిత విద్యుత్ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు ఉచితం, మరమగ్గాలకు నెలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ ఈ రోజు నుండే వర్తిస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా 93 వేల కుటుంబాలకు లబ్ధి, 11.488 మరమగ్గాల కేంద్రాలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ పథకం కోసం ప్రభుత్వంపై ఏడాదికి రూ.150 కోట్ల భారం పడుతుందని అయిన చేనేతల సంక్షేమము దృష్టిలో పెట్టుకొని భరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, టిడిపి నాయకులు వంగాల శివరామిరెడ్డి, కడియం వెంకటేశ్వర్లు, స్వామిరెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యక్తి అనుమాన.. మృతి

కర్నూల్ అర్బన్ ఏప్రిల్ 1 ప్రభాతవార్త :

సెల్‌ఫోన్ దొంగతనం అనుమానంతో కొట్టిన ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు ఆరోపణలు వెలువడిన ఘటన కర్నూలు నగరంలో చోటుచేసుకుంది. బాధితురాలు మాదిగ నాగేశమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం, ఎమ్మిగనూర్ మండలం ఎర్రకోట గ్రామానికి చెందిన సుమాలి ఆదాము (43) గత కొన్ని సంవత్సరాలుగా కుటుంబానికి దూరంగా కర్నూలు పట్టణంలో నివసిస్తున్నాడు. అతనికి అనారోగ్య సమస్యలు ఉండగా, ఇటీవల శస్త్రచికిత్స కూడా చేయించుకున్నట్లు సమాచారం. మార్చి 31 రాత్రి అతను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. ఆసుపత్రికి చేరుకున్న కుటుంబ సభ్యులకు అక్కడి సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం, ఆదాము ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చిన వారి సెల్‌ఫోన్లు దొంగతనం చేస్తున్నాడని అనుమానంతో సెక్యూరిటీ సిబ్బంది పట్టుకున్నారని, అనంతరం బాధితులు వచ్చి అతనిపై దాడి చేసినట్లు తెలిసింది. అలాగే, ఇందిరాగాంధీ నగర్‌కు చెందిన లెనిన్ మరియు అతని తమ్ముడు హితేష్ తమ సెల్‌ఫోన్ విషయం మీద ఆదామును సీతారామ నగర్‌లోని ఎల్ఐసీ పార్క్ వద్ద విచారిస్తూ కొట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ సమయంలో ఆదాము అస్వస్థతకు గురవడంతో, లెనిన్ అతన్ని ఆటోలో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ వైద్యులు ఉదయం 10.30 గంటల ప్రాంతంలో అతను మృతి చెందినట్లు నిర్ధారించారు. తన భర్తపై జరిగిన దాడి కారణంగానే మృతి చెంది ఉండవచ్చు అని నాగేశమ్మ ఆరోపిస్తూ, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.